www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 126 శనివారం, జనవరి 31, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## తెలంగాణ రైజింగ్ 2047

# లక్ష్యాల సాధనకు కృషి

**అన్ని శాఖలు నిర్దేశిత లక్ష్యంతో ముందుకు సాగాలి**

**వ్యవసాయ, మత్స్య, కార్మిక శాఖలతో సిఎస్ సమీక్ష**





**హైదరాబాద్,జనవరి 30 :** తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాల మేరకు అన్ని ప్రభుత్వ విభాగాలకు దిశానిర్ధేశం చేసేందుకు గత మూడు రోజులుగా విభాగాల వారీగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, ఈ రోజు వ్యవసాయం, సహకార, పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, అటవీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక, ఆహార, పౌర సరఫరాల, కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, జి.ఎ.డి సర్వీసెస్ శాఖలపై డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణ విజన్ 2047 కార్యాచరణ ప్రణాళికను దృష్టి లో పెట్టుకొని నిర్ధేశిత లక్ష్యాలను చేరుకోవాలని మిగతా2లో...





## మహాత్మాగాంధీ

# 78వ వర్ధంతి

**● రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పించిన రాష్ట్రపతి,ప్రధాని ● మహాత్ముడికి నివాళి అర్పించిన చంద్రబాబు**

**న్యూఢిల్లీ,జనవరి 30 :** మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా రాజ్ ఘాట్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీసహా పలువురు ప్రముఖులు గాంధీకి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖులు, రిటైర్డ్ అధికారులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు. రాజ్‌గాట్‌లో ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. ఆయన విలక్షణ వ్యక్తిత్వం, విజయాలు మన దేశస్థులకు ఎల్లప్పుడూ సరైన మార్గాన్ని చూపిస్తూ ప్రేరణగా ఉంటాయి. అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం కోసం మన సంకల్పానికి ఆయన చిహ్నంగా నిలుస్తారని తెలిపారు.మహాత్మా గాంధీ జీవితం నిజాయితీ, సత్యాగ్రహం, అహింసా మార్గదర్శకలు మరియు సామాజిక న్యాయం కోసం చేసిన ప్రేరణాత్మక ప్రయత్నాలతో గుర్తింపు పొందింది. ఆయన వ్యక్తిత్వం మరియు విజ్ఞానం యువత, ప్రజలకి సామాజిక సమతా, దేశభక్తి మరియు స్వావలంబన పట్ల ప్రేరణగా మిగతా2లో...



## ఆర్థికమంత్రిగా

# నిర్మలమ్మ రికార్డు

**వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ**

**అత్యధికసార్లు ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా ఘనత**

**న్యూఢిల్లీ,జనవరి 30 :** నిర్మలా సీతారా మన్ ఆర్థికమంత్రిగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెడెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. 1996లో అప్పటి ప్రధాని మిగతా2లో...

## హార్వర్డ్ వర్సిటీలో

# సిఎం రేవంత్ శిక్షణ

**- వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి**



**హైదరాబాద్,జనవరి 30 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూని వర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్న మెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో మిగతా2లో...




## వెదురు కర్రలే దైవాలుగా..

# గద్దెలే గర్భగుడులుగా...

**● కోట్లాది హృదయాలను ఏకం చేస్తున్న జాతర ● మేడారం మహా జాతరకు ప్రముఖుల రాక ● గవర్నర్, డిజిపి, మంత్రుల దర్శనాలు**

# కెసిఆర్‌కు సిట్ షాక్

- మరోమారు నోటీసులు జారీ
- ఫామ్‌హౌజ్ విచారణ కుదరదని స్పష్టీకరణ
- నందినగర్ ఇంట్లోనే విచారిస్తామని వెల్లడి
- ఆదివారం 3గంటలకు విచారణకు సిద్ధంగా ఉండాలని నోటీస్
- న్యాయనిపుణులతో చర్చించి నోటీసులు ఇచ్చిన సిట్



**హైదరాబాద్,జనవరి 30 :** ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు. కాగా, నిన్న( గురువారం) సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచారణకు అందుబాటు లో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను మిగతా2లో...




# మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా సునేత్ర పవార్..

**- రేపే ప్రమాణస్వీకారం..!**

**మహారాష్ట్ర,జనవరి 30 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణంతో నెలకొన్న రాజకీయ శూన్యతకు తెరపడింది. తదుపరి ఉపముఖ్యమంత్రి ఆయన భార్య సునేత్ర పవార్ నియామకం ఖరారైంది. దివంగత అజిత్ దాదా స్థానంలో ఆమె శనివారం ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని మిగతా2లో...

## జలశక్తి కమిటీ ముందు

# ముగిసిన భేటీ



**పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును తొలగించాలి**

**కమిటీ ముందు తెలంగాణ డిమాండ్**

**న్యూఢిల్లీ,జనవరి 30 :** కేంద్ర జలవివాదాల పరిష్కా ర కమిటీ సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటలపాటు ఈ భేటీ జరిగింది. 12 అంశాలు చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం మిగతా2లో...

## తెలంగాణ నీటి ప్రయోజనాలను

# వదులుకోం

- పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు పై చర్చే లేదు
- హరీష్ రావు నిజాలు తెలుసుకుని మాట్లాడాలి
- పదేళ్లలో సాగునీటి రంగాన్ని భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్
- మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి 30:** కేంద్ర జలసంఘం ఛైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు అంశాన్ని అధికారులు మిగతా2లో...

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

(మొదటి పేజీ తరువాయి)

హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004-08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం, భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947 నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు ముందుకు తెచ్చారు. 1959-64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967-1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు. ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవే శపెట్టారు. 1982-84 మధ్యకాలంలో వరుసగా మూ డు సార్లు, ఆ తరువాత 2009-12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇప్పుడు తొమ్మిదోసారి నిర్మలమ్మ బడ్జెట్ తో ముందుకు రానున్నరు. ఈ మూడేళ్లు ఆమె ఆర్థికమంత్రిగా కొనసాగితే రికార్డు సృష్టించడం ఖాయం.

# తెలంగాణ నీటి ప్రయోజనాలను వదులుకోం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తిగా వ్యతిరేకించినట్టు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షించేలా అవసరమైన వాదనలను అధికారులు వినిపించారని చెప్పారు. పోలవరం - బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని శుక్రవారం నాటి సమావేశంలో సీడబ్ల్యూసీ ఛైర్మన్ స్పష్టంగా చెప్పారన్న మంత్రి... గతంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా లిఖితపూర్వకంగా తెలిపారని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో తెలంగాణకు నీటి వాటాల్లో నష్టం జరిగిందని ఆరోపించారు. కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ ప్రభుత్వం చుక్క నీరు కూడా వదులుకోదని.. తెలంగాణ నీటి హక్కుల కోసం సర్వశక్తులు ఒడ్డుతూ పోరాడుతున్నట్లు వివరించారు. నీటి వాటాలపై చర్చలకు తాము సిద్ధమేనని అన్నారు. దిల్లీ సమావేశం గురించి మాజీమంత్రి హరీశ్ రావు తెలుసుకొని మాట్లాడితే బాగుండేదని ఉత్తమ్ సూచించారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం 60, 70 టీఎంసీలను మాత్రమే వ్యవసాయానికి ఉపయోగించారని.. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని విమర్శించారు. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన బీఆర్ఎస్ నేతలు తమను విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ఆదిత్యనాథ్ దాస్ గురించి పదేపదే మాట్లాడడం తగదన్న ఆయన... తెలంగాణ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నందుకే ఆదిత్యనాథ్ దాస్‌ను ప్రభుత్వ సలహాదారుగా పెట్టుకున్నట్లు వివరించారు. కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీ సమావేశం దాదాపు రెండు గంటల ఈ భేటీ సాగింది. ఈ అంశంపై తెలంగాణ ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి 12 అంశాలు చర్చించాలని ప్రతిపాదించామన్నారు. పోలవరం నల్లమల్ల సాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టొద్దని స్పష్టం చేసినట్లు తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య పలు జల వివాదాలు ఉన్నాయి.. కృష్ణా, గోదావరి జలాలపై అనేక అంశాలు ఉన్నాయి, అందుకే సమావేశానికి వచ్చామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీ తన అజెండాను చెప్పలేదని.. తదుపరి సమావేశం సీడబ్ల్యూసీ నిర్ణయిస్తుందన్నారు. అనంతరం.. ఈ అంశంపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.

# వెదురు కర్రలే దైవాలుగా.. గద్దెలే గర్భగుడులుగా...

**మేడారం,జనవరి 30 :** వెదురు కర్రలే దైవాలుగా, గద్దెలే గర్భగుడులుగా, పసుపు,కుంకుమలే వజ్రాభరణాలుగా, బెల్లమే నిలువెత్తు బంగారంగా, ఒడిబియ్యమే పరమాన్నంగా, చీర ముక్కరైక బట్టలే సారెలుగా మారి తల్లులకు సమర్పించే అపూర్వ ఆధ్యాత్మిక మహోత్సవం మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర భక్తి పారవశ్యంతో అట్టహాసంగా కొనసాగుతోంది. వన దేవత మన దేవత జన దేవత అంటూ అపార విశ్వాసంతో కోట్లాది భక్తుల హృదయాలను ఏకం చేసే ఈ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన జాతరకు దేశం నలుమూలలతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తజనం మేడారానికి తరలివస్తున్నారు. జాతర ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడుతోంది. ఎటు చూసినా భక్తులే దర్శనమిస్తున్నారు. క్రమబద్ధంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లలో భక్తుల బారులు దర్శనానికి ఎదురుచూస్తుండగా, ప్రశాంత వాతావరణంలో తల్లుల దర్శనాలు సజావుగా కొనసాగుతున్నాయి. భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాయి. ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు.జంపన్న వాగులో పుణ్యస్నానాలతో భక్తుల సందడి నెలకొనగా, గద్దెల వద్ద భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. జాతర ప్రాంగణం అంతటా వైద్య బృందాలు అప్రమత్తంగా సేవలందిస్తుండగా, క్యూ లైన్ల వద్ద వాలంటీర్లు నిరంతరం భక్తులకు సహకారం అందిస్తున్నారు. భక్తుల రద్దీని తట్టుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్థంగా కొనసాగుతున్నాయి. మేడారం మహా జాతరకు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి సుమారు 500 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు సేవలందిస్తున్నారు. సమ్మక్క?సారలమ్మ గద్దెల వద్ద, క్యూ లైన్లలో భక్తులకు సహాయం చేయడం, జంపన్న వాగు వద్ద సూచనలు ఇవ్వడం, తప్పిపోయిన భక్తులను శిబిరాలకు చేర్చడం వంటి సేవలతో వాలంటీర్లు జాతరలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తల్లులను దర్శించుకున్నారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అమ్మవార్లను దర్శించుకున్నారు .మంత్రి సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, గండ్ర సత్యనారా యణ అమ్మవార్లను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ ఓవెన్ సమ్మక్క-సారలమ్మలకు తులాభారం సమర్పించి తల్లులను దర్శించుకున్నారు .ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి దర్శనాలు మరింత సులభంగా, వేగంగా జరుగుతున్నాయని, భద్రత, పారిశుద్ధ్యం, వైద్య సేవలు మెరుగ్గా ఉన్నాయని భక్తులు ప్రశంసిస్తున్నారు.

# కెసిఆర్‌కు సిట్ షాక్

(మొదటి పేజీ తరువాయి)

సిట్ తిరస్కరించింది. హైదరాబాద్ నందినగర్లోని నివాసంలో అందుబాటులో ఉండాలని కేసీఆర్ కు సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని జనవరి 29న 160 సీఆర్ పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండగా..బంజారాహిల్స్ లోని నందినగర్ లో ఆయన నివాసంలో అధికారులు నోటీసులు అందించారు. జనవరి 30న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేనని సిట్ అధికారులకు కేసీఆర్ లేఖ రాశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలని అధికారులకు సూచించారు. అలాగే భవిష్యత్ లోనే ఎలాంటి నోటీసులైనా..ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ అడ్రస్ కే పంపాలని విన్నవించారు. అయితే కేసీఆర్ వినతిపై న్యాయనిపుణులతో చర్చించిన సిట్ ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3గంటలకు బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసంలో విచారిస్తామని నోటీసు జారీ చేసింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే దానిపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయించారు.

# తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాల సాధనకు కృషి

(మొదటి పేజీ తరువాయి)

అదే విధంగా భవిష్యత్ లో యూరియా, ఎరువుల పంపిణీని ఐటి ఆధారిత సేవల ద్వారా పటిష్టంగా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, హార్టికల్చర్ శాఖలలో అమలవుతున్న పథకాలపై సమీక్షించారు. ఆయిల్ పామ్ ఎ÷-లాంటేషన్, ప్రజల అవసరాల మేరకు పండ్లు, కూరగాయల పెంపకం విస్తృతంగా ప్రోత్సహించాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. ప్రభుత్వం హైబ్రిడ్ మోడ్ లో భాగంగా చేపట్టిన రంగారెడ్డి జిల్లా కోహెడ మార్కెట్ నిర్మాణ పనులపై సమీక్ష చేశారు. అదే విధంగా రాష్ట్రంలో రైతుల సంక్షేమం, పంటల దిగుబడి, రైతు సమస్యల పట్ల వ్యవసాయ శాఖ నిరంతర మానిటరింగ్ చేయాలని డిజిటల్ క్రాప్ సర్వే కూడా నిర్వహించాలని సూచించారు.÷ాష్ట్రంలో వ్యవసాయ రంగం ప్రస్తుత స్థితిగతులు, రైతులకు అందుతున్న సేవలు, సాగునీటి లభ్యత, విత్తనాలు?ఎరువుల సరఫరా, పంటల దిగుబడి, అలాగే సహకార శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. రాబోయే సాగు కాలానికి అవసరమైన విత్తనాలు, ఎరువులు తగినంతగా అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను సి.ఎస్ ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా స్థాయిలో పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సహకార సంఘాల పనితీరు, రైతు సహకార సంఘాల ఆర్థిక స్థితి, రుణాల పంపిణీ పై సమీక్ష చేశారు. సహకార సంఘాలను మరింత పటిష్టం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పారదర్శకతతో కూడిన వ్యవస్థను అమలు చేయాలని, రైతుల విశ్వాసాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవుతున్నాయా లేదా అన్నదానిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, సమస్యలు ఎదురైన చోట వెంటనే పరిష్కరించాలని సి.ఎస్ స్పష్టం చేశారు.పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్యశాఖ : అనంతరం పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్యశాఖలపై సి.ఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పశు సంవర్ధక రంగం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, డెయిరీ రంగంలో ఉత్పత్తి పెంపు, రైతులకు మెరుగైన ఆదాయం కల్పించడంపై చేపట్టిన కార్యక్రమాలు, మత్స్యశాఖ ద్వారా మత్స్యకారుల సంక్షేమానికి అమలు చేస్తున్న పథకాల పురోగతిని ప్రధాన కార్యదర్శి సమీక్షించారు.శువైద్య సేవలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, పశు ఆరోగ్య శిబిరాల నిర్వహణను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

పశువుల వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. డెయిరీ అభివృద్ధి అంశంలో పాల సేకరణ, శీతలీకరణ కేంద్రాల సామర్థ్యాన్ని పెంచాలని, చిన్న, సన్నకారు పాడి రైతులకు లాభదాయకంగా ఉండే విధంగా విధానాలు రూపొందించాలని పేర్కొన్నారు. సహకార డెయిరీ సంస్థల పనితీరును మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మత్స్యశాఖ సమీక్షలో, చేపల ఉత్పత్తి పెంపు, చెరువులు, కుంటలు, మల్లన్న సాగర్, కొండపోచమ్మ, మిడ్ మానేరు, పాలేరు తదితర జలాశయాల్లో చేపల పెంపకం పై కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. మత్స్యకారులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, మత్స్యకారుల సంక్షేమ పథకాలు సమయానికి లబ్దిదారులకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల మధ్య సమన్వయం ఉండేలా పనిచేయాలని, ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో అలసత్వం వహించకూడదని సి.ఎస్ స్పష్టం చేశారు.

# మహాత్మాగాంధీ 78వ వర్ధంతి

(మొదటి పేజీ తరువాయి)

నిలుస్తాయి. కార్యక్రమంలో గాంధీకి ప్రత్యేక పుష్పాంజలి, ప్రతిమలకు పూల మాలలు, స్మరణీయ ప్రసంగాలు మరియు సంగీత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భక్తులు, స్థానికులు, పర్యాటకులు కూడా భాగస్వామ్యమై, గాంధీ జీవితం, సూత్రాలు గురించి అవగాహన పెంపొందించుకున్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎక్స్‌లో ట్వీట్ చేసారు.జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింసా విధానంతో కోట్ల మంది దేశప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్ర్యం సాధించారు. గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి. వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతిపిత మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. 'సత్యం తాత్కాలికంగా ఓడినట్టుగా కనిపించవచ్చు.. కానీ ఎప్పటికీ ఓడదు' అని చెప్పడమే కాక.. తన చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్ని గడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ. నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివాళులు' అని వైఎస్ జగన్ ట్వీట్ ద్వారా పేర్కొన్నారు. ఈ ట్వీట్ ద్వారా గాంధీజీ జీవితాన్ని, ఆయన బోధనలను జగన్ గుర్తుచేసుకున్నారు.

# మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా సునేత్ర పవార్..

(మొదటి పేజీ తరువాయి)

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. భర్త మరణంతో కుంగిపోయిన ఆమె.. ఎన్సీపీ సీనియర్ నేతల ప్రతిపాదనను అంగీకరిస్తూ బాధ్యతలు స్వీకరించేందుకు ముందుకొచ్చారు. మహారాష్ట్ర తొలి మహిళా ఉప ముఖ్యమంత్రిగా సునేత్ర గుర్తింపు సాధించనున్నారు.బారమతి విమాన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణంతో తదుపరి డిప్యూటీ సీఎం ఎవరు? నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (NCPని నడిపించేది ఎవరు? అనే ప్రశ్నలు ఉత్పన్నమయ్యాన్నాయి. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేతలు కొందరు పవార్ స్థానాన్ని ఆశించారు కూడా. అయితే.. కొందరు సీనియర్ నాయకులు మాత్రం అజిత్ పవార్ భార్య సునేత్ర పవార్ పేరును ప్రతిపాదించారు. రాజకీయ దురంధరుడైన అజిత్ దాదా వారసత్వాన్ని కొనసాగించేందుకు సునేత్రనే సరైన వ్యక్తి అని వారందరూ తీర్మానించారు.

# జలశక్తి కమిటీ ముందు ముగిసిన భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదించింది.. పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టవద్దని కోరింది. ట్రైబ్యునల్ తీర్పు వచ్చే వరకు 50 శాతం వాడుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ అధికారులు లేవనెత్తిన పలు అంశాలపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. వారంలోగా అజెండా అంశాలు ఖరారు చేసి లిఖితపూర్వకంగా ఇవ్వాలని సీడబ్ల్యూసీ ఛైర్మన్ తెలిపారు. అజెండా అంశాలు ఖరారయ్యాక భేటీ తేదీని ఖరారు చేస్తామని ఛైర్మన్ స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నదీ జలాల నిర్వహణ, వినియోగం విషయంలో కొనసాగుతున్న వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం శుక్రవారం ఢిల్లీలో ప్రారంభమైంది. సీడబ్ల్యూసీ ఛైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన జరుగుతోంది. కమిటీ తదుపరి చర్చల కోసం జల వివాదాలకు సంబంధించిన అజెండా అందజేయాలని కమిటీ సభ్యులను సీడబ్ల్యూసీ ఛైర్మన్ కోరారు. ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, జలవనరుల శాఖ సలహాదారులు, ఇంజనీర్ ఇన్- చీఫ్‌లు, జలవనరుల శాఖ అధికా రులు, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ ఛైర్మన్లు, ఎన్‌డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజనీర్ హాజరయ్యారు. ఏపీ నుంచి జలవనరుల శాఖ అడ్వైజర్- వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి పలువురు అధికారులు హాజరయ్యారు. అలాగే తెలంగాణ నుంచి ఆదిత్యనాథ్, ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, కేంద్ర రాష్ట్ర సమన్వయ అధికారి గౌరవ్ ఉప్పల్ హాజరయ్యారు.

# హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.

# నాంపల్లి ఫర్నీచర్ షాప్ అగ్నిప్రమాదం

- కంటతడి పెట్టిస్తున్న మృతుడి ఫోన్ కాల్ ఆడియో
- రక్షించాలంటూ వేడుకున్న ఇంతియాజ్



**హైదరాబాద్,జనవరి 30 :** నాంపల్లి ఫర్నీచర్ షాపులో జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నెల 24న షాపులోని సెల్లార్‌లో చెలరేగిన మంటల్లో చిక్కుకుని ఐదుగురు మరణించారు. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించి ఒక బాధితుడి కాల్ రికార్డింగ్ ఆడియో లీకైంది. మృతుల్లో ఒకరైన ఇంతియాజ్ అనే యువకుడు.. అగ్ని ప్రమాదం సంభవించిన తర్వాత తన స్నేహితుడికి ఫోన్ చేసి, రక్షించమని వేడుకున్నాడు. తాను మంటల్లో లోపల చిక్కుకున్నట్లు, బయటకు రావడానికి ఏమీ కనిపించడం లేదని స్నేహితుడికి చెప్పాడు. అందులోంచి బయటకు రావడానికి అన్ని దారులు మూసుకుపోయాయని ఫోన్లో చెప్పాడు. తనతోపాటు పిల్లలు కూడా ఉన్నట్లు తెలిపాడు. ప్రస్తుతం ఇంతియాజ్‌కు సంబంధించిన ఈ ఆడియో వైరల్ అవుతోంది. ప్రాణాలు కోల్పోవడానికి కొద్ది సేపటి ముందు కాల్‌లో అతడి ఆవేదన అందరినీ కలిచివేస్తోంది. చివరి క్షణాల్లో బాధితుల వేదన కూడా రికార్డయ్యింది. ఘటనకు సంబంధించి.. సెల్లార్‌లోని ఫర్నీచర్ షాపులో మంటలు చెలరేగి, భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో లోపల ఉన్న ఐదుగురు అందులో చిక్కుకుపోయారు. చుట్టూ పొగ, మంటల ధాటికి బయటికి రాలేకపోయారు. బయటికొచ్చే ఏ మార్గం లేకపోవడంతో అందులోనే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అందరూ బయటికొచ్చేశారు. లోపల గార్డు యాదయ్య కుమారులు ప్రణీత్, అఖిల్ ఉండిపోయారు. వారిని కాపాడేందుకు ఉస్మాన్ ఖాన్, ఆయన భార్య బేబి, ఇంతియాజ్ వెళ్లారు. చివరకు ఈ ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

## రామగుండం రాజకీయాల్లో యువ అధ్యాయం... 56 వ డివిజన్‌లో శ్రావణి ఎంట్రీ


### ద్వారకా నగర్‌లో వికసించనున్న కమలం... 56వ డివిజన్‌లో బీజేపీ దూకుడు






**రామగుండం జనవరి 30 (పీపుల్స్ న్యూస్):** అతి చిన్న వయసులోనే జాతీయ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీలో గుర్తింపు సాధించిన బొడ్డుపల్లి శ్రావణి -- రంజిత్ కుమార్ రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో తిలక్ నగర్ 56వ డివిజన్ నుంచి బీజేపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ద్వారకా నగర్ పరిధిలో కమలం వికసించబోతుందనే నమ్మకంతో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నారు. కేవలం 25 ఏళ్ల వయసులోనే పార్టీపై నమ్మకం, సిద్ధాంతాలపై అంకితభావంతో ముందుకు వచ్చిన శ్రావణి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా ప్రాణాలను కూడా లెక్కచేయకుండా పార్టీ కోసం పని చేసిన ఒక సామాన్య కార్యకర్తకు దక్కిన గుర్తింపుగా ఈ అవకాశాన్ని భావిస్తున్నాను. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశానికి అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా పనిచేస్తాను. ఈ ఎన్నికల్లో విజయం సాధించి కమలం జెండాను ఎగరవేయడమే నా లక్ష్యం" అని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. యువత, మహిళలు, సాధారణ ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆమె స్పష్టం చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థులకు బీ ఫారాలు అందజేత..







**హైదరాబాద్, జనవరి 30, (పీపుల్స్ న్యూస్ ):** తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా జనసేన పార్టీ పోటీ చేస్తున్న అభ్యర్థుల కొరకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్ జిల్లా కో-ఆర్డినేటర్ రాధారం రాజలింగం కి , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కో-ఆర్డినేటర్ ప్రేమ్ కుమార్ లకి జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి , రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ , ఆర్.కె.సాగర్ లు బీ ఫామ్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్లకు పోటీ చేస్తున్న అభ్యర్థులకు బీఫామ్ లను పంపిస్తున్నట్లు పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి తెలిపారు.

## 26 వార్డు, 6 వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా నామినేషన్ దాఖలు



**పెద్దపల్లి , జనవరి 30, (పీపుల్స్ న్యూస్ ) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి నియోజకవర్గం నాయకులు మూల హరీష్ గౌడ్,రాసూరి హరి ల సమక్షంలో పెద్దపల్లి మున్సిపల్ లోని 26 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జనసేన పార్టీ నాయకులు కొల్లూరి క్రాంతి, 6 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు జవ్వాజి కవిత లు నామినేషన్ వేశారు.

## పోలీసుల పట్ల ఎమ్మెల్యే చేసిన అసభ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

### తెలంగాణ పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపిరెడ్డి యేదుల

**హైదరాబాద్, జనవరి 30 , (పీపుల్స్ న్యూస్ ) :** హైకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తున్న పోలీసుల పట్ల ఎమ్మెల్యే చేసిన అసభ్య వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపిరెడ్డి యేదుల అన్నారు. వీణవంక మినీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్బంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీసుల మీద చేసిన వ్యాఖ్యలను, వారి ప్రవర్తనను తీవ్రంగా ఖండించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా గుంపులుగా వెళ్లడమే కాకుండా, బాధ్యత గల ప్రజా ప్రతినిధి అయి ఉండి కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ వెళ్ళడానికి ప్రయత్నించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం దురదృష్టకరమన్నారు. అక్కడ ఉత్పన్నమయ్యే శాంతి భద్రతల పరిస్థితి గురించి, కోర్టు ఉత్తర్వుల గురించి పోలీసు అధికారులు ఎమ్మెల్యే కి పూర్తిగా వివరించినప్పటికీ వారు అనుచితంగా ప్రవర్తించడమే కాక మహిళా పోలీసు అధికారులపట్ల కూడా దురుసుగా ప్రవర్తించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం గర్హనీయం. ఒక బాధ్యత గల ఎమ్మెల్యే అయ్యుండీ పోలీసు అధికారుల మత ప్రస్తావన తేవడం అత్యంత గర్హనీయం. పైగా అక్కడ ప్రత్యక్షంగా లేని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ని ఉద్దేశించి, మత ప్రస్తావన చేస్తూ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమైనవి. బాధ్యత గల ప్రజా ప్రతినిధి అనేది మర్చిపోయి కేవలం పబ్లిసిటీ కోసం వివాదాలు సృష్టించడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడాన్ని ప్రజాస్వామిక వాదులు అందరూ ఖండించాలన్నారు. ప్రజా ప్రతినిధులు తమ బాధ్యతల పట్ల మరింత గౌరవంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల పట్ల, శాంతి భద్రతల పట్ల నిబద్ధతతో విధులు నిర్వర్తిసున్న తెలంగాణ పోలీసుల ఖ్యాతిని ఎవరూ విస్మరించలేరని, అలాంటి వ్యవస్థ మీద మత పరమైన వ్యాఖ్యలు చేయడం అత్యంత గర్హనీయం. ఈ సంఘటనను పోలీసు వ్యవస్థ మనోబలాన్ని దెబ్బతీసే చర్యగా పరిగణిస్తామన్నారు. ఇలాంటి చర్యల పట్ల పోలీసు శాఖ తీవ్రంగా వ్యవహరిస్తుందని గుర్తుంచుకోవాలి. చట్ట ప్రకారం చర్యలకు మేము ఉపక్రమిస్తామన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెంటనే తన అసంగత, అసంబద్ధ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, పోలీసు అధికారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై అవగాహనా





**మేడ్చల్ కలెక్టరేట్ : జనవరి 30, (పీపుల్స్ న్యూస్ )** ప్రజలు ఇలాంటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని మెడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా వైద్య ఉ ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీదేవి అన్నారు. మెడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని నారపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జాతీయ కుష్టు వ్యాధి నిర్ములన కార్యక్రమం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సంవత్సరం " వివక్షతను అంతం చేయడం -గౌరవాన్ని నిర్ధారించడం "అనే ప్రధాన అంశం తో ఈ కార్యక్రమం ద్వారా కుష్టు వ్యాధి పై ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు అవగాహనా కార్యక్రమాలు స్కూల్స్ లో, కాలేజీ లో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విజయవంతం గా ట్రీట్మెంట్ తీసుకుంటున్నటువంటి లెప్రసీ పేషంట్ ని సన్మానించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సత్యవతి, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శోభన, డిపిఎంఓ సింహారాజు, పల్లెదావాఖనా డాక్టర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ లు పాల్గొన్నారు.

## ప్రిసైడింగ్ ,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల నిర్వాహణపై శిక్షణ

**మేడ్చల్ కలెక్టరేట్ : జనవరి 30, (పీపుల్స్ న్యూస్ )** తెలంగాణ వ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలకు సాధారణ ఎన్నికలు-2026 లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదు, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రిసైడింగ్ అధికారి,అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు మురళీ, వేణుల చే మొదటి స్థాయి శిక్షణ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరం లో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికలకు ఉపయోగించే సామాగ్రి సేకరణ, ఎన్నికలు జరిగే సమయంలో, ఎన్నికలు ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ అప్పగించే సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి, ప్రతి పోలింగ్ స్టేషన్ లోనూ వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు ఖచ్చితంగా చూసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో ప్రతి ఓటు ఎంతో కీలకమని పోలింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఓటుహక్కును వినియోగించుకోవాలని ఫోరం-12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని ఏర్పాటుచేశామని ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నిర్వహణ నోడల్ అదికారి విజయ్ కుమారి, బ్యాలెట్ బాక్స్ నిర్వహణ నోడల్ అదికారి సాంబశివ రావు , పోస్టల్ బ్యాలెట్










పేపర్ నోడల్ అదికారి ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు







**పటాన్ చెరు, జనవరి 30, (పీపుల్స్ న్యూస్ ) :** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ థీమ్ పార్కులో గల గాంధీ మహాత్ముడి కాంస్య విగ్రహానికి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. భవిష్యత్తు తరాలకు మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలను అందించాలన్న లక్ష్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో మహాత్ముడి విగ్రహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడారం జాతరలో డిజిపి పర్యటన







### గవర్నర్, మంత్రి సీతక్క లతో దర్శనం







**హైదారాబాద్ : జనవరి 30, (పీపుల్స్ న్యూస్ ) :** మేడారం లోని అడవి తల్లులు సమ్మక్క-సారలమ్మల మహా జాతరలో అత్యంత కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. భక్త జనసందోహం పోటెత్తిన వేళ.. క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి శుక్రవారం మేడారంలో పర్యటించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్‌లో విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి దర్శనం చేసుకున్నారు. అంతకుముందు, గద్దెల వద్దకు చేరుకున్న డిజిపి వనదేవతలను దర్శించుకుని మొక్కుల రూపంలో 'నిలువెత్తు బంగారం' (బెల్లం) సమర్పించుకున్నారు. జాతరలో రద్దీ పెరిగిన నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో డిజిపి మాట్లాడుతూ జాతర చరిత్రలో తొలిసారిగా ప్రవేశపెట్టిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం భద్రతలో కీలక మార్పులు తీసుకొచ్చిందని వివరించారు. 'మేడారం 2.0' పేరుతో అమలు చేస్తున్న 'టీజీ-క్వెస్ట్' కృత్రిమ మేధ ఆధారిత డ్రోన్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా సుమారు 30 చదరపు కిలో మీటర్ల మేర ప్రతి అంగుళాన్ని నిశితంగా గమనిస్తున్నామన్నారు. ఈ డ్రోన్లు 'డిజిటల్ బీట్ ఆఫీసర్లు'గా వ్యవహరిస్తూ అటవీ ప్రాంతం, జంపన్న వాగు వంటి ప్రదేశాల నుంచి ఎప్పటికప్పుడు ప్రత్యక్ష సమాచారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా జనసందడిలో పిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ రిస్ట్ బ్యాండ్లు మంచి ఫలితాలనిస్తున్నాయని, పాత నేరస్తులను గుర్తించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్, అనుమానాస్పద వస్తువులను పసిగట్టేందుకు ఏఐ అలర్ట్స్ వాడుతున్నామని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం సుమారు 13 వేల మందికి పైగా పోలీస్ సిబ్బంది ఏడు రోజుల పాటు నిరంతరం విధుల్లో ఉంటారని డిజిపి వెల్లడించారు. వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా 2000 ఎకరాల్లో 37 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేసి, వాటిని ఏఎన్పీఆర్ నిఘా వ్యవస్థతో అనుసంధానించామన్నారు. దాదాపు 450 సీసీటీవీల ద్వారా జాతరలోని ప్రతి కదలికను హైదరాబాద్‌లోని రాష్ట్ర కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం 3800 ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని, జాతరలో ఎక్కడ ఏ సమస్య ఎదురైనా తక్షణమే స్పందించేలా 24 గంటల పాటు పోలీస్ హెల్ప్ డెస్కులు అందుబాటులో ఉన్నాయని డిజిపి వివరించారు. ఈ పర్యటనలో మల్టీ జోన్-1 ఐజీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, ములుగు ఎస్పీ కేకన్ సుధీర్ రామ్ నాథ్, మేడారం బందోబస్తు కోసం వచ్చిన ఐపిఎస్ అధికారులు డిజిపి వెంట ఉన్నారు.

శనివారం, జనవరి 31, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 4

# నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సీఎం సహాయనిధి అండ

## పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, జనవరి 30, (పీపుల్స్ న్యూస్ ) :** ఆపద లో ఉన్న నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ డివిజన్ కి చెందిన కడాలి రాజేశ్వరి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.4 లక్షల విలువైన ఎల్ఓసిని శుక్రవారం సాయంత్రం పటాన్ చెరు లోని తన కార్యాలయంలో రాజేశ్వరి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి నిరు పేదలకు వరమన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# తాడిచెట్టు పైనుండి పడి రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాల పాలైన గీతా కార్మికుడు

## వీరగోని కుమారస్వామి గౌడ్

## హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించిన తెలంగాణ గౌడ సంఘం నాయకులు



**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 30( పీపుల్స్ న్యూస్):**హనుమకొండ జిల్లా,కాజీపేట మండలం, బట్టు పల్లి గ్రామానికి చెందిన వీరగోని కుమారస్వామి గౌడ్ వృత్తిరీత్యా తాడి చెట్టు ఎక్కి కళ్ళు తీస్తు న్న సందర్భంగా మోకుజారి కింద పడి రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాల పాలయ్యాడు. అక్కడే ఉన్న తోటి గీత కార్మికులు అతన్నీ హంటర్ రోడ్‌లో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న పల్లె లక్ష్మణ్ గౌడ్ నాయకత్వంలోని తెలంగాణ గౌడ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీపతి.గోపిగౌడ్ వెంటనే హాస్పిటల్‌కి వెళ్లి గీత కార్మి కున్నీ పరామర్శించి వారి కుటుంబానికి నైతిక ధైర్యం అందించి అతని యొక్క యోగక్షేమాల గురించి డాక్టర్ తో మాట్లాడి ప్రభుత్వం నుండి వచ్చే ఎక్స్ గ్రేషియా ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టేట్ జాయింట్ సెక్రెటరీ జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా గౌరవాధ్యక్షులు మార్క రవీందర్ గౌడ్, జిల్లా నాయకులూ, చిర్రా వెంకటస్వామి గౌడ్, మాచర్ల. సాయి చందు గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్,శిలం.కరుణ గౌడ్, పరామర్శించిన వారిలో ఉన్నారు

# మేడారంలో మరుగు దొడ్ల వద్ద అరిగోస ,,,! అక్కడ కూడా చేయి చూపుతున్న వైనం

## ఉచిత మరుగు దొడ్ల కాడ అనధికారికంగా వసూళ్లు

## రూ 10 నుంచి 20 వరకు ఇవ్వాలిసిదేనట దుర్గంధంతో అల్లాడుతున్న భక్తులు





**మేడారం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 30 (పీపుల్స్ న్యూస్):**మేడారం మహా జాతరలో భక్తులు ఎదుర్కొంటున్న పరిశుద్ధ సమస్యలు తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి కోట్లాది మంది భక్తులు తరలి వచ్చే ఈ మహా జాతర ప్రభుత్వం వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రకటించినప్పటికీ క్షేత్ర స్థాయిలో పరిస్థితులు బిన్నగా కనిపిస్తున్నాయి ముఖ్యంగా ఒక్కసారి వినియోగించలంటే రూ 10 నుంచి 20 వరకు ఇవ్వలిసిదేనంట్టు డిమాండు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ఇవ్వకపోతే లోపలికి అనుమతించకపోవడం మాటల దురుసుతన ము ప్రదర్శించడం జరుగుతోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జాతర సందర్భంగా 5,700 తాత్కాలిక మరుగు మరుగు దొడ్లు ఏర్పాటు చేసినట్టు అధికారులు చెబుతున్నప్పటికీ భక్తుల రద్దీకి తగినట్లుగా శుభ్రపరిచే చర్యలు జరగడం లేదన్న విమర్శలు ఉన్నాయి చాలా చోట్ల మరుగు దొడ్ల చుట్టూ దుర్వాసనతో భక్తులు నిలబడ లేని పరిస్థితి నెలకొన్నది ముఖ్యంగా మహిళలు వృద్ధులు తీవ్ర ఆశకర్యానికి గురవుతున్నారు మరుగు దొడ్ల లో అవసరమైన నీటి సరఫరా సక్రమంగా లేకపోవడం మరో పెద్ద సమస్యగా మారింది నీరు లేకపోవడంతో వియోగం తర్వాత సుబ్రతపటించడం కష్టంగా మారింది భక్తులు చెబుతున్నారు ఈ కారణంగా మరుగు దొడ్లలో పరిశుభ్రత మరింత పెరుగుతోందనీ స్థానికులు చెబుతున్నారు

# మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు హెలికాప్టర్ ద్వారా విచ్చేసిన

## తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.







**మేడారం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 30 (పీపుల్స్ న్యూస్):**ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర్, ప్రత్యేక అధికారులు ఉన్నత పోలీస్ అధికారులు తదితరులు పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ

# విచారణ పేరిట వేధించాలని ప్రభుత్వం కుట్ర పన్నుతోంది

## అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్‌ల

**అడ్డగుట్ట, జనవరి 30, (పీపుల్స్ న్యూస్ ) :** తెలంగాణ సాధించి,ప్రగతి వైపు నడిపించిన నాయకుడిని విచారణ పేరిట వేధించాలని ఈ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అడ్డగుట్ట చౌరస్తాలో నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ కేసీఆర్ కి నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు.



కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణ ప్రజలకు ఇవ్వడమే అని అన్నారు. పాలన చేతకాక,ప్రభుత్వాన్ని నడపలేక ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి నోటీసులు ప్రతిపక్ష నేతలకు ఇవ్వడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే చెల్లింది అని మండిపడ్డారు, యువత,మహిళలు, రైతులు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలాంటి నోటీసులు ఇస్తున్నారు అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంస్థలు ప్రయివేట్ ఏజెంట్ లా పని చేస్తున్నాయని అన్నారు. ఎన్ని విచారణలు చేసినా,ఎన్ని అక్రమ కేసులు పెట్టిన మా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కడిగిన ముత్యంలా ఉంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్ నక్కమధు, వసంత, శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్, అల్లా బక్షీ, మల్లేష్, శంకర్,రామప్ప, రవి,గోపి, దేవయ్య, రామస్వామి, అమర్, మహేందర్, రమేష్, మహేష్, సత్య నారాయణ, శాంసన్, విజయ, విమల, చిన్న, రజిని, భాగ్య, రమా, మహేశ్వరి, పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతర పర్యవేక్షణకు ఏర్పాటు చేయాలి







## ఎన్నికల సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి.

**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 30, (పీపుల్స్ న్యూస్ ) :** కౌంటింగ్ సెంటర్ల వద్ద తగిన బందోబస్తుతో పాటు స్ట్రాంగ్ రూంల వద్ద నిరంతర పర్యవేక్షణకు ఏర్పాటు చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదు, మూడుచింతలపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలలో స్ట్రాంగ్ రూంలను, కౌంటింగ్ సెంటర్లు ఎన్నికల సాధారణ పరిశీలకులు కొర్ర లక్ష్మి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీలలో ఎన్నికల నియమావళి ననుసరించి స్ట్రాంగ్ రూంలను, కౌంటింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సంబంధిత ఆర్ఓలను పరిశీలకులు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్ట్రాంగ్ రూంల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలు, కౌంటింగ్ సెంటర్లలో కౌంటింగ్ టెబుళ్ల ఏర్పాటుకు సంబంధించిన అంశాల పై పలు సలహాలు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులు సాంబశివరావు, సుగుణబాయి, తదితరులు పాల్గొన్నారు.



# అయినోళ్లకు (ఆ)కుల.. కానోళ్లకు కంచాలా

## డిపిఆర్ఓ ఇష్టారాజ్యం

## జర్నలిస్టు కడుపు కొట్టి మాడుస్తున్న డి పి ఆర్ ఓ

**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 30 (పీపుల్స్ న్యూస్) :** ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన మేడారం సమ్మక్క సారక్క జాతరకు దేశ నలుమూలల నుండి లక్షలాదిమంది సమ్మక్క సారక్కలను దర్శించుకునేందుకు వస్తారు. 2026 మేడారం జాతరకు కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల కొరకు 251 కోటి నిధులను మంజూరు చేసింది. అందులో భాగంగా కవరేజ్ కొరకు వచ్చే జర్నలిస్టులకు డిపిఆర్ఓ ఆఫీసు కు అన్ని ఆఫీసులకు నిధులు ఇచ్చినట్లు నిధులు మంజూరు చేసారు. కవరేజ్ కోసం జర్నలిస్టులు రాష్ట్రం నుండే కాకుండా..దేశ నలుమూలల నుండి కూడా వస్తుంటారు.వచ్చిన ప్రతి జర్నలిస్ట్ కు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి. కానీ డి పి ఆర్ ఓ ఇవ్వన్నీ పక్కన పెట్టి.. మన దేవతల కీర్తి నాలుగు మూలల చాటి చెప్పే ఫోర్త్ పిల్లర్ జర్నలిస్టుల కడుపు కొట్టి.."అయినోళ్లకు (ఆ)కుల.. కానోళ్లకు కంచాలా" పెట్టి అసలు జర్నలిరులకు తినడానికి తిండి లేక అల్లాడిపోతున్నా.. డి పి ఆర్వో పట్టించుకోకుండా..ఎలాగైనా ట్రాన్స్ ఫర్ లేదా సస్పెండ్? అవుతాననే ధైర్యంతో.. జర్నలిస్టులకు నీళ్ల చారు.. ఉడికి ఉడకని అన్నం.. ఇష్టమొచ్చిన కూరగాయలు..కల్తీ నూనెలు..కచరా..పచరా.. ఉప్పు లేని పప్పు..పెరుగు లేని మజ్జిగ..వేసి పనికి రాని వంటలు వండించి..అమ్మవార్ల ప్రతీ వార్తను ప్రపంచానికి అందించి వనదేవతల కీర్తిని చాటి చెప్పే జర్నలిస్టులకు అపరిశుభ్రవాతావరణంలో (ఆ)కుల తిండి పెట్టి...చెప్పరాని కొట్లాట తినడానికి పెడుతున్నాడు.ఇదిలా ఉంటే ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను వాటర్ బాటిల్స్, రైసు, వంటకు సంబంధిత సరుకులు స్టోర్ రూమ్ లో పెట్టి తాళం వేసుకొని బయటికి తీయడం లేదని సమాచారం. అయినవారికి (ఆ)కుల అన్నం పెడుతూ కానీ వారికి కంచాన నీళ్ల చారు పోస్తూ.. కవరేజ్ చేసే జర్నలిస్టులకు ఇష్టం వచ్చిన రీతిలో అన్నం.. డి పి ఆర్వో అన్నా...కూడా ప్లాస్టిక్ పేపర్లో ఇసిరి వేస్తూ..ఉడకని.. అన్నంతో మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర లో కవరేజ్ కోసం వచ్చిన జర్నలిస్టులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. కవరేజ్ చేసి అలసిపోయిన జర్నలిస్టులు ఏదైనా అమ్మవారి దయ అని ఉన్నది లేనిది తిని అనారోగ్యాల పాలవుతున్నారు.అంతా కలుషితం అని తెలిసినా ప్రాణం పెట్టి వృత్తి ధర్మాన్ని కాపాడుకోవడంలో భోజనం ఎలా ఉన్నా భుజించుకొని కవరేజ్ కొరకు పనుల్లో నిమగ్నమయ్యారు.అయితే ఇదే అదనుగా..,ఆఖరుగా.. ఆసరాగా..మేడారం జాతరకోసం కాపు కాచుకుని కూర్చున్న డి పి ఆర్ ఓ జర్నలిస్టులకు వచ్చిన నిధులను పక్కదారి పట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

కుల మతాభీష్టంగా వంట పనులు


- తింటే తిను...లేకుంటే..లేదు..
- అన్నం వడ్డిస్తూ...అవహేళన చేసిన (ఆ)కుల వడ్డించినోళ్ళు
- కనుసైగలతో వంటవాళ్లను కవరేజ్ చేసిన డి పి ఆర్వో
- టీ - షర్ట్స్ పంపిణీలో అవకతవకలు..
- మంత్రి ఇలాకాలో..జర్నలిస్టులకు అవమానం

డి పి ఆర్ ఓ ఆఫీస్ లో పనిచేస్తున్న ఇద్దరు ముస్లిం వ్యక్తులు డిపిఆర్ఓ ముస్లిం అయినందున ఇద్దరినీ అర్హత లేని పదవులు ఇచ్చి వారిని దగ్గరికి తీసుకుంటూ మరో డిపిఆర్ఓ లెక్క వారిని చలామణి చేయిస్తున్నట్లు జర్నలిస్టులు గుసగుసలాడుతున్నా అర్హతకు మించిన పదవులు ఇచ్చి జర్నలిస్టుల ను చిన్నచూపు చూస్తున్న డి పి ఆర్ ఓ ను తక్షణమే ఇక్కడి నుండి తొలగించి వేరే డిపిఆర్ఓ ను నియమించవలసిందిగా జర్నలిస్టులు అధికారులు కోరారు.మంత్రి సీతక్క ఇలాకాలో ఒక డి పి ఆర్వో ఆడిందే ఆట పాడిందే పాట గా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మంత్రి సీతక్క ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాడని, జాతరకు ముందు మంత్రి విధులు సక్రమంగా నిర్వహించాలని హెచ్చరించినా.. పట్టించుకోవడం లేదు.జర్నలిస్టులకు ఇచ్చే టీ షర్ట్స్ ఇచ్చే విధానంలో కూడా సక్రమమైన చర్యలు లేవన్నారు.స్థానిక జర్నలిస్టుల పట్ల డి పి ఆర్వో అహంకారం,అమర్యాద గూర్చి చెప్పనక్కర్లేదు.,అందువల్ల తక్షణమే ములుగు డి పి ఆర్వో ను అన్ని విషయాలపై సమగ్ర విచారణ చేపట్టి తక్షణమే డి పి ఆర్వో ను తొలగించాలని జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు.

# వన దేవతల సాక్షిగా చిన్నారి హరిత సందేశం



ట్రైనీ డిఎస్పి అగర్వాల్ కు సమ్మక్క పేరుతో ఉన్న మొక్కను బహుమతిగా అందజేసిన నైనిక రజువా








**మేడారం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 30 (పీపుల్స్ న్యూస్):** మొక్కలు నాటి పరిరక్షించాలని పిలుపునిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రామవరం ప్రాంతానికి చెందిన చిన్నారి నైనిక రజువా ప్రత్యేక చైతన్యం కల్పిస్తోంది. సెయింట్ మేరీస్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న ఆమె దేశ ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రసంశలు లందుకున్న ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, గ్రీన్ మోటార్ వెహికల్ గార్డెన్,సింగరేణియన్ మొక్కల రాజశేఖర్ వద్ద ప్రకృతి హరిత దీక్ష తీసుకున్న నైనిక రజువా "ప్రకృతి హరిత దీక్ష -- భావితరాలకు రక్ష" నినాదంతో మేడారం సమ్మక్క--సారలమ్మ మహా జాతరలో హరిత సందేశాన్ని వ్యాప్తి చేసింది.జాతర సందర్భంగా సమ్మక్క పేరుతో ఒక మొక్క, సారలమ్మ పేరుతో మరో మొక్కను తీసుకుని ప్రకృతి హరిత దీక్ష కండువా ధరించి జంపన్న వాగు స్వాగత తోరణం వద్ద నుంచి మొక్కలు నాటాలని ప్రచారం చేసింది. గద్దెల వద్ద మొక్కలను సమర్పించేందుకు వెళ్లిన సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న మహిళా ట్రైనీ డీఎస్పీ అగర్వాల్‌కు సమ్మక్క పేరుతో ఉన్న మొక్కను బహుమతిగా అందజేసింది. మరో మొక్కను తానే పరిరక్షిస్తానని తల్లులను ప్రార్థించింది.చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్న నైనికను ట్రైనీ డీఎస్పీ అగర్వాల్ అభినందించారు. గతంలో తిరుమల మెట్ల మార్గంలో కూడా హరిత ప్రచారం నిర్వహించిన ఆమె, అదే స్ఫూర్తితో మేడారం జాతరలో లక్షలాది భక్తుల మధ్య ప్రకృతి సందేశాన్ని పంచడం విశేషంగా నిలిచింది.

## మేడారం జాతరలో లేడీ ఐ పి ఎస్ డాన్స్ వైరల్.. బ్యాక్గ్రౌండ్ తెలుసా?





**మేడారం ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 30( పీపుల్స్ న్యూస్):**మేడారం జాతరలో మంత్రి సీతక్కతో కలిసి థింసా నృత్యం చేసిన ఐపీఎస్ ఆఫీసర్ వసుంధర యాదవ్ సోషల్ మీడియాలో వైరల్గా మారారు. చక్కని అభినయం, సంప్రదాయమైన నృత్యం చూసి నెటిజన్లు ఆమె గురించి తెలుసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. యూపీకి చెందిన వసుంధర 2023 ఐపీఎస్ బ్యాచ్ అధికారిణి. ప్రస్తుతం ఖమ్మం జిల్లా సత్తుపల్లి సబ్ డివిజన్ కల్లూరు ఏసీపీగా ఉన్నారు. ఈమె ఐపీఎస్ అజయ్ను పెళ్లి చేసుకున్నారు..

## మౌలిక వసతులు పెంచాలి : టిఆర్ఎస్ నేత బాలరాజు.



**కుత్బుల్లాపూర్ : జనవరి 30 (పీపుల్స్ న్యూస్):**కూకట్పల్లి జోన్ డిసిపి ఎం సుదర్శన్ ను కొత్బుల్లాపూర్ బీసీ సెల్ బి ఆర్ ఎస్ నాయకుడు కస్తూరి బాలరాజు మర్యాదపూర్వకంగా కలిశారు.సందర్భంగా కుత్బుల్లాపూర్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాలు వంటి అంశాలపై ఆరా తీశారు. ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగంగా జరగాలని బాలరాజు ఆకాంక్షించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ఆయన కొనియాడుతూ అదే అభివృద్ధిని కొనసాగించాలని బాలరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న చౌదరి, రంజాన్, శివ నాయక్, సంగమేష్, గౌస్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ వేడుకలు. హాజరైన భక్తులు...






**కుత్బుల్లాపూర్ : జనవరి 30 (పీపుల్స్ న్యూస్ )**సూరారం డివిజన్లోని శివాలయ నగర్ బంజారా అసోసియేషన్ దుర్గాదేవి ఆలయంలో 19వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండకల్లా శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల శ్రీనివాస్ మధుసూదన్ రెడ్డి, మురళి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గోపాల్ నాయక్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అమ్మవారి ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, కాలనీ వాసుల ఐక్యతకు ఆలయాలు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని పేర్కొన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో ప్రాంతం సుభిక్షంగా, శాంతియుతంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమం మొత్తం భక్తుల జయజయధ్వానాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగింది

# అధికారులకు ముడుపులు యదేచ్చగా నిర్మాణాలు

**- రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ దందా... !?**

**- మౌనంగా టౌన్ ప్లానింగ్ అధికారులు.**

**- బారి సెల్లార్ నిర్మాణం.. అడ్డగోలు అంతస్తులు.**



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION TS-bPASS

REVOCATION LETTER
(REVOCATION OF THE BUILDING PERMISSION As per GHMC TS-bPASS ACT)

To,

Sri. M. RAMA RAO S/O. LATE. M. RAMACHANDRA BABU & OTHERS D.A CUM G.P.A HOLDER M/S. S R INFRA TECH, Represented by its Managing Partner : SRI. DHANIREDDY SUDARSHAN REDDY S/o SRI.D. SIVA REDDY H.NO.8-3-677/27, SRI KRISHNA DEVARAYA NAGAR, HYDERABAD-500072. TELANGANA.

| | |
|---|---|
| Lr No | 299321/GHMC/10687/2023 |
| Date | 06-07-2023 |

Dear Sir/Madam,

Sub: GREATER HYDERABAD MUNICIPAL CORPORATION - Proposed construction of Individual Residential Building on Plot No/House No: H.NO. 6-2-100/3, Street/Road: BALANAGAR MAIN ROAD, Locality: BALANAGAR, Survey No: 112, Balanagar(V), Moosapet Circle 23, Kukatpally Zone, Balanagar(M), GHMC, Medchal - Malkajgiri(Dist) Misrepresentation of Facts – Permission Revoked - Reg.


Ref:
1. Building Registration / Self Certification vide no : 299321/GHMC/10687/2023 dated: 14-06-2023. issued through the TS-bPASS application.
2. Post verification dt 06-07-2023.

With reference to subject & references cited, it is to inform that you have obtained building permission for construction of Stilt for Parking + 2 Upper Floor In Plot No/House No: H.NO. 6-2-100/3, Street/Road: BALANAGAR MAIN ROAD, Locality: BALANAGAR, Survey No: 112, Balanagar(V), Moosapet Circle 23, Kukatpally Zone, Balanagar(M), GHMC, Medchal - Malkajgiri(Dist), based on Self Certification submitted by you and the same has been examined as per the provisions of Building Rules 2012 vide G.O.Ms No: 168 M.A. dt : 07-04-2012 & it's time to time amendments and as per the provisions of approved Master Plan etc., and it is observed that the permission has been obtained by misrepresenting the facts as stated below:

- As Verified and Recommended by TPS and ACP, The site under reference has been inspected and also verified the documents submitted along with application. The applicant has not submitted the proper link documents, legal heirs certificate and death certificate. The plot area is not tallying with submitted documents by the applicant. Hence the proposed file may not be considered.
- As Verifiied and recommended by TPS and ACP, The site under reference has been inspected and also verified the documents submitted along with application. The applicant



**కూకట్ పల్లి : జనవరి 30 (పీపుల్స్ న్యూస్)**
మూసాపేట సర్కిల్ 53 పరిధిలోని బాలానగర్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న 6-2-100/3 గల ఇంటి నెంబర్ లో అక్రమ నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతుంది. రెసిడెన్షియల్ భవన నిర్మాణానికి మాత్రమే అనుమతి తీసుకొని, అదే భవనాన్ని కమర్షియల్ అవసరాలకు ఉపయోగించేందుకు నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఓ భారీ సెల్లార్, అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారు. సదరు నిర్మాణదారుడు పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులతో కుమ్మక్కై అక్రమ నిర్మాణానికి పాల్పడుతున్నట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. స్థానికులు చాలామంది అధికారులకు ఫిర్యాదు చేసిన ఈ నిర్మాణంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు.



**అనుమతులు ఒకలా... వినియోగం మరోలా .**

బాలానగర్ ప్రధాన రహదారికి ఈ అక్రమ నిర్మాణం ఆనుకొని ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఎదురవుతాయి. ఈ నిర్మాణం పూర్తి చేసుకుంటే చౌరస్తా ప్రాంతంలో వాహనాల రద్దీ, పార్కింగ్ అస్తవ్యస్తం కారణంగా తరచూ ప్రమాదాలు జరిగే అవకాశం కనిపిస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక, అంబులెన్స్ వాహనాలు చేరడం కూడా కష్టంగా మారే పరిస్థితి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, తమ బాధ్యతలను విస్మరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడంతో అధికారుల పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ వినియోగం వల్ల భవన భద్రతపై కూడా సందేహాలు తలెత్తుతున్నాయి. సరైన పార్కింగ్, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు లేకపోవడం వల్ల ఏ చిన్న ప్రమాదం జరిగినా భారీ ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**అక్రమ నిర్మాణాల వల్ల ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిది?**

నగరాల్లో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయి. అనుమతులు లేకుండా, భవన నిబంధనలను పూర్తిగా ఉల్లంఘిస్తూ నిర్మిస్తున్న కట్టడాల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటే బాధ్యత ఎవరిది అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మూసాపేట సర్కిల్ బాల నగర్ లో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణపై స్థానికులకు మరిన్ని అనుమానాలు ఉన్నాయి. నిర్మాణదారుల నిర్లక్ష్యంతో పాటు, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు చేతులు దులుపుకోవడమే పరిస్థితిని మరింత విషమం చేస్తోంది. క్షేత్రస్థాయిలో తనిఖీలు జరపాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది అడ్డగోలుగా లంచాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా మద్దతిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అనుమతులకు మించి అంతస్తులు, సెల్లార్లు నిర్మించడం, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల ఏ క్షణమైనా ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది.

ప్రమాదం జరిగితే మాత్రం బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టేసుకుంటూ తప్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. అక్రమ నిర్మాణాలకు పాల్పడిన బిల్డర్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, లంచాలకు అలవాటు పడిన అధికారులపై కూడా కఠిన శిక్షలు విధించాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులతో మంత్రి లోకేశ్ ముఖాముఖి.. మాట్లాడిన విషయాలివే..

**కాకినాడ, జనవరి 30:** కాకినాడలో పర్యటించిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ జేఎన్ టీయూలో విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర చేసిన తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ప్రతి నెలా విద్యా ర్థులతో మాట్లాడతానని.. ఇలాంటి కార్య కమాలు ప్రతి నెలా నిర్వహిస్తామని తెలిపారు. తాను చిన్నప్పుడు బట్టీ పట్టి చదవలేదని, పాఠం మొత్తం విని నేర్చుకునేవాడినని గుర్తుచేశారు. కుంభ మేళా కార్యక్రమం చూసి క్రౌడ్ మేనేజ్ మెంట్ నేర్చుకున్నానని తెలిపారు.మీరూ గుర్తుం చుకోండి...'డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను మొదటిసారి హైదరాబాద్లో చంద్రబాబు ఇంటికి భోజనానికి పిలిచినప్పుడు చూశాను. ఆ తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. కష్టకాలంలో తోడుగా వచ్చిన వారిని ఎప్పుడూ మరచిపోకూడదు. మీరు కూడా ఈ విషయం గుర్తుంచుకోవాలి' అని విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ సూచించారు. కులం, మతం, ప్రాంతం



పేరుతో కొంతమంది గొడవలు పెడుతున్నారని, ఏ కుటుంబంలో పుడతామో ఎవరి చేతుల్లోనూ ఉండదని చెప్పారు. కెమికల్ ఇంజనీరింగ్ మంచి కోర్సు అని, భవిష్యత్తులో అనకాపల్లిలో కెమికల్ ఫార్మా కంపెనీలు పెడతామని లోకేశ్ తెలిపారు.స్థానికులకే అవకాశం..త్వరలో రాష్ట్రానికి 760 కంపెనీలు తీసుకొస్తున్నామని, అగ్రికల్చర్ ఎంత ముఖ్యమో.. పరిశ్రమలు కూడా అంతే ముఖ్యమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దావోస్ వెళ్లి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో చాలా కంపెనీలకు శంకుస్థాపన చేశామని చెప్పారు. 4 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని.. అందులో 80 శాతం స్థానికులకే ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, మందులు అందుబాటులో తెచ్చామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, త్వరలో పరిష్కారం చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.ఆసక్తికర సమాధానాలు..విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి ఆసక్తికర సమాధానం ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగగా, లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడు బంక్ కొట్టలేదు' అని సమాధా నమిచ్చా రు. తాను ఎంబీఏ చదువుతున్న సమయంలో 90 % అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100% అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించిన లోకేశ్.. వారి సందేహాలను నివృత్తి చేశారు.

## నిర్మలా సీతారామన్ 9వ బడ్జెట్.. దేశ చరిత్రలో రికార్డు: పాకా సత్యనారాయణ

**విజయవాడ, జనవరి30 :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ను ప్రవేశపెట్టడం దేశ చరిత్రలో రికార్డు అని బీజేపీ రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ వ్యాఖ్యానించారు. ఆమె అనుభవాన్ని, ఒకే ప్రభుత్వం పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ బడ్జెట్తో దేశ వృద్ధి రేటు గణనీయంగా పెరుగుతోందని వెల్లడించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతోందని అంచనా వేస్తున్నారని తెలిపారు.

ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానానికి చేరుకునే అవకాశం ఉందని పాకా సత్యనారాయణ వివరించారు. 2014లో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ, నేడు నాల్గోస్థానానికి చేరుకోవడం ప్రధానమంత్రి నరేంద్రమోదీ పదేళ్ల అద్భుత పరిపాలనకు నిదర్శనమని ఉద్ఘాటించారు. 2014లో రూ. 14.30 లక్షల కోట్లుగా ఉన్న బడ్జెట్, నేడు రూ. 50 నుంచి రూ. 40 లక్షల కోట్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవడమే కాకుండా, ప్రపంచ యుద్ధాల ప్రభావం భారత్పై పడకుండా ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించిందని తెలిపారు. రష్యా నుంచి చమురు దిగుమతులు, యూరోపియన్ యూనియన్తో కుదుర్చుకున్న ఒప్పందాలు భారతదేశ పరపతిని పెంచాయని తెలిపారు.భారత్ ఎదిగితే ప్రపంచం ఎదుగుతుంది..భారత్ ఎదిగితే ప్రపంచం ఎదుగుతుందని యూరోపియన్ యూనియన్ అధ్యక్షులు చెప్పడం విశేషమని పాకా సత్యనారాయణ పేర్కొన్నారు. ఏపీ




ప్రయోజనాల దృష్ట్యా ఈ బడ్జెట్లో కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయని తెలిపారు. పోలవరం నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా తీసుకోవడంతో పనులు వేగవంతం కానున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని నాశనం చేసిందని ధ్వజమెత్తారు. అమరావతిని చట్టబద్ధమైన ఏకైక రాజధానిగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్యాకేజీలు, నాబార్డ్ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహాయం అందనుందని వెల్లడించారు.

# ఇయ్యాక పోతే కూల్చారు. ఇస్తే కట్టుకుంటున్నారు

## బౌరంపేటలో మళ్లీ తెర పైకి అక్రమ నిర్మాణం. నామమాత్ర కూల్చివేతలతో అధికారుల చర్యలపై అనుమానాలు.



**కుత్బుల్లాపూర్ : జనవరి 30 (పీపుల్స్ న్యూస్)**
దుండిగల్ సర్కిల్ 59 పరిధిలోని బౌరంపేట డాలర్ డ్రీమ్ స్ట్రీట్, ప్లాట్ నెంబర్--5లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతుంది. G+2 నిర్మాణానికి అనుమతులు తీసుకొని G+4 ఆపై ఒక బారి పెంట్ హౌస్ నిర్మాణం నిర్మాణం జరుగుతుంది. గతంలో ఈ అక్రమ నిర్మాణంపై అధికారులు నామమాత్రంగా కూల్చివేతలు నిర్వహించి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారి కి ఆనుకుని ఉన్న ఈ ప్లాట్ నుండి దుండిగల్ సర్కిల్ 59 టౌన్ ప్లానింగ్ అధికారులు పెద్ద మొత్తంలో గుంజినట్లు తెలుస్తుంది. మరోవైపు ఇప్పటికే సదరు నిర్మాణదారుడు శరవేగంగా భవనాన్ని పూర్తి చేసుకునే పనిలో ఉన్నాడు .

**అప్పుడు కూల్చారు... ఇప్పుడు కడుతున్నారు.**
బౌరంపేట డాలర్ డ్రీమ్ ప్లాట్ నెంబర్ 5 లో జరుగుతున్న అక్రమ నిర్మాణం పై స్థానికుల ఫిర్యాదుల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు గతంలో అక్కడికి చేరుకుని కొంత భాగాన్ని మాత్రమే కూల్చివేసి వెళ్లిపోయారని, అయితే ఆ తర్వాత మళ్లీ అదే స్థాయిలో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల అలసత్వం, సరైన పర్యవేక్షణ లేకపోవడమే అక్రమ నిర్మాణాలకు ఊతమిస్తున్నదని వారు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాల వల్ల కాలనీలో డ్రైనేజీ సమస్యలు, రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడమే కాకుండా, భవిష్యత్తులో ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్టాలు కేవలం సామాన్యులకేనా? అక్రమంగా నిర్మాణాలు చేపట్టేవారిపై ఎందుకు కఠిన చర్యలు ఉండవని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుని, అక్రమ నిర్మాణాన్ని పూర్తిగా కూల్చివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని బౌరంపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ఇలాంటి అక్రమ నిర్మాణాలు మరిన్ని పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు

**అధికారులు మొద్దు నిద్ర వీడాలి.**
నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ నిర్మాణాల వల్ల ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. టౌన్ ప్లానింగ్, అధికారుల మొద్దు నిద్ర కారణంగానే అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే వారు మళ్లీ ధైర్యంగా నిర్మాణాలు చేపడుతున్నారని ప్రజలు అంటున్నారు. వెంటనే నిర్మాణ పనులను నిలిపివేసి, అక్రమంగా పునర్నిర్మాణం చేపట్టిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు మొద్దు నిద్ర వీడి, అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించి ప్రజలకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# హిమాలయాల్లో 'ఆపరేషన్ పసిఫిక్'



**హిమాలయ:** హిమాలయ ప్రాంతం మరోసారి తీవ్ర అరణ్యాగ్నికి వేదికగా మారింది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని లోహిత్ వ్యాలీతో పాటు నాగాలాండ్‌లోని జుకో వ్యాలీలో చెలరేగిన కార్చిచ్చులు విస్తృతంగా వ్యాపించి, పర్యావరణంతో పాటు మానవ ప్రాణాలకు కూడా ముప్పుగా మారాయి. ఎత్తైన పర్వత ప్రాంతాల్లో మంటలను నియంత్రించడం అత్యంత క్లిష్టమైన పని కావడంతో, భారత వైమానిక దళం 'ఆపరేషన్ పసిఫిక్' పేరుతో సహాయక చర్యలు చేపట్టింది. సముద్ర మట్టానికి సుమారు 9,500 అడుగుల ఎత్తులో ఉన్న లోహిత్ వ్యాలీలో మంటలు వేగంగా వ్యాపిస్తు న్నాయి. పొడిబారిన వాతావరణం, దట్టమైన అరణ్యాలు, బలమైన ఈదురుగాలులు కలసి అగ్నిప్రమాదాన్ని మరింత తీవ్రతరం చేస్తున్నాయి. లోయల ఆకృతి కారణంగా గాలులు మంటలను ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వేగంగా తరలిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు.
నేలమీద నుంచి అగ్నిమాపక చర్యలు చేపట్టడం దాదాపు అసాధ్యంగా మారడంతో వైమానిక సహాయం అనివార్యమైంది. ఈ పరిస్థితుల్లో భారత వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా అగ్నిమాపక చర్యలు కొనసాగిస్తోంది. ప్రత్యేకంగా అమర్చిన బాంబీ బకెట్ల సాయంతో ఇప్పటి వరకు దాదాపు 12 వేల లీటర్ల నీటిని మంటలపై కుమ్మరించారు. అయితే తక్కువ విజిబిలిటీ, దట్టమైన పొగ, అకస్మాత్తుగా మారుతున్న గాలుల దిశలు పైలట్లకు తీవ్రమైన సవాలుగా మారుతున్నాయి. ప్రతి ఫ్లైట్ కూడా అత్యంత జాగ్రత్తతో, ప్రమాదకర పరిస్థితుల్లో నిర్వహించాల్సి వస్తోందని వైమానిక దళ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలా ఉండగా, నాగాలాండ్-మణిపూర్ సరిహద్దులోని ప్రసిద్ధ జుకో వ్యాలీలో కార్చిచ్చు కారణంగా 30 మంది పర్యాటకులు చిక్కుకు పోవడం ఆందోళన కలిగిస్తోంది. ట్రెక్కింగ్ కోసం వచ్చిన ఈ పర్యాటకులు పొగమంచు, మంటల కారణంగా సురక్షిత మార్గాలకు చేరుకోలేక అక్కడే ఉండిపోయారు. ఆహారం, తాగునీరు పరిమితంగా ఉండటంతో పాటు, పొగ వల్ల శ్వాసకోశ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. పర్యాటకుల రక్షణ కోసం ఎన్‌డీఆర్ఎఫ్, స్థానిక పరిపాలన, అటవీ శాఖతో కలిసి వైమానిక దళం సమన్వయ చర్యలు చేపడుతోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే హెలికాప్టర్ల ద్వారా తరలింపు చేపట్టాలని యోచిస్తున్నారు. అదే సమయంలో నేలమీద నుంచి సురక్షిత మార్గాలను తెరచేందుకు ప్రయత్నాలు కొనసాగు తున్నాయి .అరణ్యాగ్నుల తీవ్రతను.. ఈ కార్చిచ్చులు కేవలం తాత్కాలిక అగ్నిప్రమాదంగా కాకుండా, వాతావరణ మార్పుల ప్రభావానికి నిదర్శనంగా మారుతున్నాయన్న అభిప్రాయం నిపుణుల నుంచి వ్యక్తమవుతోంది. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, తేమ శాతం తగ్గడం, మానవ నిర్లక్ష్యం వంటి అంశాలు అరణ్యాగ్నుల తీవ్రతను పెంచుతున్నాయని వారు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అరణ్య సంరక్షణ, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.
ప్రస్తుతానికి పరిస్థితిని గంటగంటకు సమీక్షిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అవసరమైతే మరిన్ని హెలికాప్టర్లు, సహాయక బృందాలను రంగంలోకి దించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. హిమాలయాల్లో కొనసాగుతున్న ఈ పోరాటం, ప్రకృతి విపత్తుల్ని ఎదుర్కొనేందుకు సమన్వయపూర్వక చర్యలు ఎంత కీలకమో మరోసారి గుర్తు చేస్తోంది.

# ఫిబ్రవరిలో ఎన్సీపీ వర్గాల విలీనం.. అధ్యక్ష పదవికి పోటీలో నలుగురు



**ముంబై:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించడంతో నేషనల్ కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాలు తిరిగి కలిసిపోయే ప్రయత్నాలు జోరుగా జరుగుతున్నాయి. దీనిపై ఫిబ్రవరి రెండో వారంలో ఒక ప్రకటన చేసే అవకాశం ఉంది. ఇరు పార్టీల (ఎన్‌సీపీ-ఎన్‌సీపీఎస్‌పీ) సీనియర్ నేతల సమాచారం ప్రకారం, విమాన ప్రమాదానికి మందు రెండు పార్టీల విలీనంపై అజిత్ పవార్ గత డిసెంబర్, ఈ ఏడాది జనవరిలో పలు పర్యాయాలు తన బాబాయ్ అజిత్ పవార్‌తో సమావేశమయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత పవార్లు ఇరువురూ సంయుక్తంగా విలీనం ప్రకటన చేయాలని అనుకున్నారు. కాగా, వచ్చే వారంలో ఇరు పార్టీ నేతలు విలీనం ఖరారుపై చర్చించేందుకు సమావేశం కానున్నట్టు చెబుతున్నారు. మరోవైపు, అజిత్ పవార్ ఎన్‌సీపీ అజిత్ పవార్ వర్గానికి చెందిన చెందిన కొందరు రాజకీయ ప్రయోజనాలను ఆశిస్తూ తక్షణ విలీనాన్ని కోరుకోవడం లేదని, శరద్ పవార్ వర్గంలోని వారు మాత్రం తక్షణ విలీనాన్ని ఆశిస్తున్నారని తెలుస్తోంది. విలీనం ప్రక్రియలో సునేత్ర పవార్ కీలక పాత్ర పోషించనున్నట్టు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. శరద్ పవార్, మరో ముగ్గురు బరిలో..కాగా, పార్టీ చీఫ్ బాధ్యతలు చేపట్టే అవకాశాలున్న వారిపై కూడా చర్చ జరుగుతోంది. ఈ జాబితాలో శరద్ పవార్‌తో పాటు అజిత్ పవార్ భార్య, రాజ్యసభ ఎంపీ సునేత్ర పవార్, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే, అజిత్ వర్గానికి చెందిన ప్రఫుల్ పటేల్ ఉన్నారని తెలుస్తోంది.

# ఫాస్టాగ్ యూజర్లకు గుడ్ న్యూస్ ఆ డబ్బులు రీఫండ్ చేసిన





**న్యూఢిల్లీ:** జాతీయ రహదారుల అథారిటీ కీలక నిర్ణయం తీసుకుంది. టోల్ ప్లాజాల వద్ద చోటు చేసుకుంటోన్న ఎర్రర్ ల వల్ల ఫాస్టాగ్ అమౌంట్‌ను కోల్పోతున్న వాహనదారులకు తీపి కబురు వినిపించింది. అటువంటి వారికి రీఫండ్ చెల్లిస్తోంది. ఇప్పటికే 18 లక్షలకు పైగా ఫాస్టాగ్ యూజర్లకు ఎన్‌హెచ్ఏఐ చెల్లింపులు చేసింది. టోల్ ప్లాజాల వద్ద తమ వాహనాలు వెళ్లనప్పటికీ- కొన్నిసార్లు ఫాస్టాగ్ వ్యాలెట్ల నుండి టోల్ అమౌంట్ డెబిట్ అవుతున్న సంఘటనలు విస్తృతంగా వెలుగులోకి వస్తోన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. చాలాకాలంగా వాహనదారులు ఇటువంటి సమస్యలను ఎదుర్కొంటూ వస్తోన్నారు. తమ వాహనం టోల్ గేట్ దాటనప్పటికీ ఫాస్టాగ్ వాలెట్ నుండి అమౌంట్ డిడక్ట్ అవుతోండటం వాహనదారులకు తీవ్ర ఆందోళన కలిగించింది. ఇది ఎర్రర్ వల్ల సంభవించిందని ఎన్‌హెచ్ఏఐ గుర్తించింది. ఇటువంటి తప్పు డిడక్షన్ల కారణంగా 2025 జనవరి నుండి డిసెంబర్ మధ్య కాలంలో 17.7 లక్షల కేసులలో టోల్ ఛార్జీలను తిరిగి చెల్లించింది.
ఈ కేసుల్లో దాదాపు 35 శాతం మంది వాహనదారులు, తమ వాహనాలు టోల్ ప్లాజా వద్ద లేనప్పుడే అమౌంట్ డెబిట్ అయినట్లు గుర్తించారు. టోల్ ఆపరేటర్లు వాహన వివరాలను మాన్యువల్‌గా- అంటే చేతితో నమోదు చేసేటప్పుడు జరిగే పొరపాట్ల వల్ల ఇలాంటి తప్పు లావాదేవీలు జరుగుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఈ తరహా సమస్యలను పూర్తిగా నివారించడానికి- ఉపరితల రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఈ మాన్యువల్ ఎంట్రీ ఎంపికను భవిష్యత్తులో పూర్తిగా తొలగించే ఆలోచనలో ఉంది. ఈ చర్య టోలింగ్ ప్రక్రియలో మరింత పారదర్శకత, ఖచ్చితత్వాన్ని తీసుకువస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఎలక్ట్రానిక్ టోల్ వసూళ్లకు సెంట్రల్ క్లియరింగ్ హౌస్ సేవలను అందించే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వివరాల ప్రకారం.. గత ఏడాది మొత్తం కోట్లాది ఫాస్టాగ్ లావాదేవీల్లో ఎర్రర్స్ చోటు చేసుకున్నాయి. వీటిల్లో తాజా చెల్లింపులు 0.03 శాతం మాత్రమే. మిగిలిన వాహనదారులకూ చెల్లింపులు జరుపుతామని ఎన్‌హెచ్ఏఐ పేర్కొంది. టోల్ వసూలు కోసం వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లను కంప్యూటర్లల్లో మాన్యు వల్‌గా పొందుపర్చే పద్ధతిని నిలిపివేయడంపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని ఎన్‌హెచ్ఏఐ వివరించింది. మాన్యువల్ సిస్టమ్‌లో టోల్ అటెండెంట్లు తప్పు వివరాలను నమోదు చేసే అవకాశం ఉందని పేర్కొంది. ఫాస్టాగ్ అమలు వల్ల టోల్ ప్లాజాల వద్ద వాహనాలు ఆగే సగటు సమయం 12.2 నిమిషాల నుంచి సగటున 40 సెకన్లకు తగ్గిందని తెలిపింది.

# మేము అధికారంలో ఉన్నంత వరకూ సహించం.. రాహుల్‌కు అమిత్‌షా వార్నింగ్



**న్యూఢిల్లీ:** రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందులో ఆమె ఇచ్చిన గమోసా (స్కార్ఫ్)ను రాహుల్ గాంధీధరించకపోవడంపై కేంద్ర మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ ఏమి చేయాలనుకుంటే అది చేయవచ్చని, అయితే బీజేపీ అధికారంలో ఉన్నంత వరకూ ఆయనను ఈశాన్య రాష్ట్రాల సంస్కృతిని అగౌరవ పరిచేందుకు అనుమతించమని అన్నారు. అసోంలోని డిబ్రూగఢ్‌లో జరిగిన కార్యక్రమంలో అమిత్‌షా మాట్లాడుతూ, విదేశీ ప్రముఖులతో సహా అక్కడికి హాజరైన వారంతా గౌరవసూచకంగా గమోసా వేసుకున్నారని, అందుకు నిరాకరించిన ఏకైక వ్యక్తి రాహుల్ మాత్రమేనని అన్నారు. దీనిపై బీజేపీతో పాటు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కూడా రాహుల్‌ను తప్పుపట్టారు. అస్సాం సహా ఈశాన్య రాష్ట్రాల సంస్కృతిని రాహుల్ గౌరవించడం నేర్చుకోవాలని, లేదంటే ఆయన ఓట్లు అడగరాదని అన్నారు. ఈ ఏడాది అస్సాం అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. నేనే ప్రత్యక్ష సాక్షిని.. నిప్పులు చెరిగిన ఖర్గేరాష్ట్రపతి విందుకు హాజరైన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తాజా వివాదంపై మండిపడ్డారు. తప్పుడు ప్రచారం ద్వారా రాహుల్ గాంధీ ప్రతిష్టను దెబ్బతీయాలని అధికార పార్టీ శతవిధాలా ప్రయత్నిస్తోందని, అయితే వారి కుతంత్రాలు ఎప్పటికీ ఫలించవని అన్నారు. '

# ఒంటరి పోరుతో విజయ్ నెగ్గుతాడా తమిళ ఎన్నికలపై ఇండియా టుడే సర్వే



**తమిళనాడు:** దేశవ్యాప్తంగా ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఓటరు ఎలా స్పందిస్తాడన్న దానిపై జాతీయ మీడియా ఛానల్ ఇండియా టుడే ఎప్పటిలాగే సీ-ఓటర్ తో కలిసి మూడ్ ఆఫ్ ద నేషన్ సర్వే చేపట్టింది. వీటి ఫలితాలను తాజాగా విడుదల చేసింది. ఇందులో దేశవ్యాప్తంగా ఎన్నికలు జరిగితే జాతీయ స్థాయిలో ఎన్డీయే కూటమికి 350కి పైగా స్థానాలు వస్తాయని అంచనా వేసింది. అలాగే ఈ ఏడాది ఎన్నికలు పెండింగ్ లో ఉన్న తమిళనాడులో ఓటరు నాడిని కూడా వెల్లడించింది.
తమిళనాడులో ఇండియా టుడే - సి ఓటర్ నిర్వహించిన మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే ఫలితాల ప్రకారం స్టాలిన్ నేతృత్వంలోని ఇండియా కూటమి మరోసారి క్లీన్ స్వీప్ చేస్తుందని తేల్చేసింది. ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే తమిళనాడులోని మొత్తం 39 స్థానాల్లో ఇండియా కూటమి ఏకంగా 38 స్థానాలను కైవసం చేసుకుంటుందని సర్వేలో తేలింది. డీఎంకే నేతృత్వంలోని ఇండియా కూటమికి అసలు పోటీయే లేదని తేల్చింది. ఈ ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమిళనాడులో ఓటరు నాడి అధికార పక్షంవైపే ఉందని ఇండియాటుడే సర్వేలో తేలింది. అలాగే ఈ ఎన్నికలతో అరంగేట్రం చేస్తున్న హీరో విజయ్ పార్టీ టీవీకే ఒంటరిపోరుతో నష్టపోవడం ఖాయమని కూడా తేలిపోతోంది. ఇప్పటికే విజయ్ పార్టీ టీవీకే ఎవరితో పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా బరిలోకి దిగుతామని పదే పదే చెప్తోంది. ఈ నేపథ్యంలో డీఎంకే కూటమికి వ్యతిరేకంగా విజయ్ కు ఓటేసేందుకు జనం సిద్దంగా లేరని సర్వే తేల్చింది. అలాగే బీజేపీ-అన్నాడీఎంకే కూటమి కూడా గత ఎన్నికలతో పోలిస్తే మరింత బలహీనపడినట్లు తేలుస్తోంది. ఈ కూటమికి ఒక్క ఎంపీ సీటును మాత్రమే ఇండియాటుడే సర్వే ఇచ్చింది. విజయ్ పార్టీ టీవీకే కేవలం 15 శాతం ఓట్లు తెచ్చుకుంటుందని ఈ సర్వేలో తేలింది.

# వాస్తవ పరిస్థితులను బడ్జెట్ గుర్తించేనా

ఏటేటా బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వే ప్రవేశ పెట్టడం, దానిపై పెద్దగా పట్టింపు లేకుండా బడ్జెట్ ప్రవేశ పెట్టడం..తూతూ మంత్రంగా సాగిపోతోంది. దేశంలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు రావడం లేదు. మూడో ఆర్థిక శక్తిగా ఎదగాలన్న మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతోంది. నిజం చెప్పాలంటే ప్రజలను మభ్యపెట్టడబం తప్ప, వాస్తవాలను పాలకులు గ్రహించడం లేదు. ప్రపంచ ఆర్థిక మాంద్యం తరుముకు వస్తున్న వేళ దేశీయంగా దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. యువతకు చేతినండా పిన కల్పించడం, ధరలను అదుపు చేయడం, నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడం వంటి చర్యలను గుర్తించడం లేదు. అమెరికా వీసాల కట్టడితో మనదేశం నుంచి వెళుతున్న నిరుద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అక్కడా ఉద్యోగాల కల్పన అన్నది భ్రమగా మారింది. ప్రపంచంలో డాలర్ పతనం ప్రారంభం అయ్యింది. ఈ ప్రభావం భారత్‌పై తీవ్రంగా పడింది. ట్రంప్ సుంకాల కారణంగా మాన మార్కెట్లు కుదేలవుతున్నాయి. దీనిపైనా ముందస్తు వ్యూహం ఉండాలి. చెప్పాలంటే ప్రతికూల పరిస్థితుల్లో దేశం ముందుకు వెళ్లే ప్రయత్నాలు సాగాలి. మన ఉత్పత్తులను మనం ఉపయోగించే పరిస్థితి రావాలి. దేశంలోని యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా వస్తూత్పత్తిని పెంచుకోవచ్చు. ధాన్యం దిగుబబడులకు అనుగుణంగా మార్కెట్ లేదు. ఇవన్నీ కూడా బడ్జెట్‌లో ఎప్పుడూ చర్చించడం లేదు. ప్రస్తుతం అంటే ఫిబ్రవరి1న ప్రవేశ పెట్టే బడ్జెట్‌లో చర్చిస్తారా అన్నది చూడాలి. మనకున్న సహజ వనరులను, మానవనరులను ఎలా జోడించి వినియోగించుకోగలమో అన్న ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రతిపాదనలు సాగుతున్నాయి. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని పరితపిస్తున్న భారత్ ఒకవైపు అవకాశాలు, మరోవైపు ముప్పులు పొంచివున్నట్లు జాతీయ ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న



పరిస్థితుల్లోనూ భారత్ వచ్చే ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతం వృద్ధిరేటు సాధిస్తుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ముఖ్యంగా ప్రపంచాన్ని ఊపేస్తున్న ఏఐ విప్లవాన్ని అందిపుచ్చుకుంటే అమెరికా తర్వాత అత్యధిక ఏఐ లిటరేట్స్ ఉన్న భారతదేశం జీడీపీ పరంగా ఎక్కడికో వెళ్లిపోతుందని అంచనా వేస్తోంది. కంపెనీలన్నీ ఏఐ రంగంలో లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు కుమ్మరించిన నేపథ్యంలో ఏమైనా తేడా వస్తే మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2008 తరహా సంక్షోభంలో కూరుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇలా జరిగే అవకాశం 10 నుంచి 20 శాతం వరకు ఉందని, దాన్ని విస్మరించలేమని చెప్పింది. అదే జరిగితే మనుగడ పోరాటంలో భాగంగా మహామహా ఐటీ కంపెనీలు పెట్టే బడ్జెట్ కోతల్లో ప్రధానంగా సమిధలయ్యేది భారతీయవైట్ కాలర్ ఉద్యోగులేనని హెచ్చరించింది. ఏఐ అమల్లోకి వచ్చిన 2022 నుంచే రొటీన్ ఉద్యోగాల కోతలు మొదలయ్యాయని, ఆర్థిక సంక్షోభం ఖాయమైతే తీవ్రత ఊహించలేని విధంగా ఉంటుందని అప్రమత్తం చేసింది. కేంద్రం ఏఐ ఆర్థిక మండలిని ఏర్పాటు చేసి, ఉద్యోగాలను కాపాడుకొనే మార్గాలను అన్వేషించాలని పిలుపునిచ్చింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం పార్లమెంటులో ఎకనామిక్ సర్వేను ప్రవేశ పెట్టారు. దీని ప్రకారం.. 2026-27 ఆర్థిక సంవత్సరం లో భారతదేశపు ఎకానమీ 6.8 శాతం నుండి 7.2 శాతం మధ్య వృద్ధి చెందుతుందని అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం స్థిరంగా దూసుకుపోతుండటం విశేషం. మన దేశ సంభావ్య వృద్ధి రేటు సుమారు 7 శాతంగా ఉంటుందని సర్వే పేర్కొంది. దేశీయ డిమాండ్.. వృద్ధికి వెన్నెముక ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు కొంత ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, భారతదేశం అంతర్గత బలాలు ఆర్థిక వ్యవస్థను కాపాడుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పెరగడం, వ్యవసాయ రంగం మెరుగైన ప్రదర్శన కనబరచడం వృద్ధికి ప్రధాన కారణాలుగా మారాయి. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. ప్రభుత్వం చేపట్టిన పన్ను హేతుబద్ధీకరణ చర్యల వల్ల సామాన్యుడి చేతిలో ఖర్చు పెట్టడానికి ఎక్కువ డబ్బులు మిగులుతున్నాయని, ఇది దేశీయ మార్కెట్లో వస్తువుల డిమాండ్ పెరగడానికి దోహదపడిందని సర్వే విశ్లేషించింది. అయితే అంతర్జాతీయ మార్కెట్లలో వచ్చే ఒడిదుడుకులను తట్టుకోగలిగేంత పటిష్టమైన బఫర్స్ భారత్ వద్ద ఉన్నాయని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేసింది. ఆర్థిక క్రమశిక్షణ పాటించడం వల్ల విదేశీ పెట్టుబడులు కూడా ఆశాజనకంగా ఉన్నాయని పేర్కొంది. సవాళ్లు , భవిష్యత్తు అంచనాలు వృద్ధి రేటు బాగున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ట్రేడ్ ఫ్రాగ్మెంటేషన్, ఆర్థిక రంగంలో నెలకొన్న సున్నితమైన పరిస్థితులపై సర్వే హెచ్చరించింది. గ్లోబల్ మార్కెట్లలో వచ్చే మార్పులు మనపై కొంత ఆలస్యంగా ప్రభావం చూపే అవకాశం ఉందని, కాబట్టి నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు , స్థిరమైన స్థూల ఆర్థిక విధానాలు మన దేశాన్ని ప్రపంచ ఆర్థిక పటంలో అగ్రస్థానంలో నిలుపుతాయని ఎకనామిక్ సర్వే ఆశాభావం వ్యక్తం చేసింది. విద్యార్థులు ఏఐని విచ్చలవిడిగా వాడటం వల్ల ఆందోళన, కుంగుబాటు పెరిగి సమస్యను పరిష్కరించే సామర్థ్యాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. మొత్తంగా ఆర్థిక సర్వే ఆశాజనక సూచనలు చేసినా, క్షేత్రస్థాయిలో అందుకు విరుద్ద పరిస్థితి ఉంది. నిరుద్యోగం తాండవిస్తోంది. పేదరికం ఇంకా పెరుగుతోంది. వీటిని సమీక్షించాల్సిన అసవరం ఉంది. ఆ మేరకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు రావాలి. సమస్యలను చర్చించి, అధిగమించే ప్రయత్నాలు చేపట్టాలి. అప్పుడే ఆర్థికంగా దేశం బలోపేతం కాగలదు.

# బంగారం ధరల్లో ఒడిదుడుకులు

**ఒక్కరోజులోనే 5లక్షల కోట్లకు క్రాష్**

**సాయంత్రానికి తిరిగి పుంజుకున్న మార్కెట్**

**న్యూఢిల్లీ,జనవరి30:** ప్రస్తుతం ఎక్కడ చూసినా బంగారం, వెండి ధరలపై చర్చ సాగుతోంది. అనూహ్యంగా అడ్డూఅదుపుల లేకుండా పెరుగుతున్న ధరలు ఎందాక పోతాయా అన్న ఆందోళన కనిపిస్తోంది. సామాన్యుల నుంచి బడా ఇన్వెస్టర్లు, వ్యవస్థాగత మదుపర్ల వరకూ అన్ని వర్గాల వారినీ పసిడి ధరల పరుగు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏ రోజు ధర ఎంత పెరుగుతుందో ఎంత తగ్గుతుందో అసలు పసిడిపై పెట్టుబడికి ఇది సరైన సమయమో కాదో తెలియక సామాన్యుల తలకిందులవుతున్నారు. అయితే, చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా గురువారం బంగారం మార్కెట్ విలువ తీవ్ర హెచ్చుతగ్గులకు లోనైంది. అంతర్జాతీయ అనిశ్చితులతో గత కొన్ని రోజులుగా అసాధారణంగా పెరుగుతున్న బంగారం ధర.. గురువారం రాత్రి అనూహ్యంగా ఒడుదొడులకు లోనై,గంటల వ్యవధిలో దారుణంగా ఊగిసలాడింది. కేవలం ఒక ట్రేడింగ్ సెషన్‌లోనే పసిడి మార్కెట్ విలువ ఏకంగా 5.5 ట్రిలియన్ డాలర్ల హెచ్చుతగ్గులకు గురైందంటే.. ప్రపంచ కమొడిటీ మార్కెట్ల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు..! ఒక్క రోజులో బంగారం మార్కెట్ విలువ ఈ స్థాయిలో మార్పులు రావడం చరిత్రలో ఇదే తొలిసారి. ని స్టాక్ మార్కెట్ వ్యవహారాల కామెంటరీ వేదిక 'ది కొబేసీ లెటర్' నెట్టింట పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ది కొబేసీ లెటర్' చేసిన ట్వీట్ ప్రకారం,



గురువారం ఉదయం అమెరికా కాలమానం ప్రకారం 9.30 గంటల నుంచి 10.25 గంటల మధ్య బంగారం మార్కెట్ విలువ ఒక్కసారిగా 3.2 ట్రిలియన్ డాలర్ల మేర పడిపోయింది. ఆ తరువాత క్రమంగా కోలుకుని మార్కెట్స్ క్లోజ్ అయ్యే సమయానికి కనిష్ఠ స్థితి నుంచి 2.3 ట్రిలియన్ డాలర్ల మేర ఎగబాకింది. అంటే.. ఒక్క సెషన్‌లోనే బంగారం మార్కెట్ క్యాపిటలైజేషన్ హెచ్చుతగ్గుల విలువ 5.5 ట్రిలియన్ డాలర్లను చేరింది. బంగారానికి ఉన్న వాస్తవ డిమాండ్‌కు మించి ధరల్లో ప్రస్తుతం హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. భౌగోళిక అనిశ్చితులు, డాలర్ బలహీనత, అమెరికా వడ్డీ రేట్లపై అనిశ్చితి వంటి వాటితో పాటు ఇతర కీలక అంశాలు ధరలను ప్రభావితం చేస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వ్యవస్థాగత మదుపర్లు కమోడిటీ మార్కెట్స్‌పై దృష్టిపెట్టడం, ఆల్గోరిథమ్-ఆధారిత ట్రేడింగ్ పెరగడం, బంగారం హెచ్చుతగ్గుల ఆధారంగా డెరివేటివ్ మార్కెట్స్‌లో కూడా ట్రేడింగ్ అధికమవడంతో పసిడి ధరలు అంచనాలకు మించి హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి.పసిడితో పాటు వెండి, ఎ÷-లాటినమ్, పెలాడియం వంటి విలువైన లోహాలన్నీ ఇదే స్థాయిలో ఒడిదుడుకులకు లోనుకావడం కమోడిటీ మార్కెట్స్‌లో ఒత్తిడికి సూచిక అని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా బంగారం ధరలకు ఈ ఏడాది బ్రేకులు ఉండకపోవచ్చని ప్రముఖ కన్‌స్టలెన్సీ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్స్‌లో ఔన్స్ మేలిమి బంగారం ధర 6 వేల డాలర్ల మార్కు దాటొచ్చనేది మెజారిటీ మార్కెట్ విశ్లేషకుల అంచనా. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్యయుద్ధాల నేపథ్యంలో కరెన్సీ స్థిరత్వంపై ఆందోళనలు, ద్రవ్యోల్బణ భయాలు, వడ్డీరేట్లపై అస్పష్టత వంటి అనేక కారణాలతో ఈ మధ్య మదుపర్లు బంగారం, వెండి లోహాల్లో పెట్టుబడులను సురక్షిత సాధనంగా భావించారు. దీంతో వీటి ధరలకు రెక్కలొచ్చాయి. అయితే, గరిష్ఠాల వద్ద సంస్థాగత మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో గురువారం వీటి విలువ ఒక్కసారిగా తగ్గింది. దీనికితోడు కంప్యూటర్ ఆధారిత ఆటోమెటిక్ అల్గారిథమ్ ట్రేడింగ్ కూడా ధరల కదలికలను తీవ్రంగా ప్రభావితం చేసిందని మార్కెట్ అనలిస్టులు చెబుతున్నారు. నేటి రోజుల్లో బంగారం ట్రేడింగ్ అనేది భౌతిక బంగారం డిమాండ్ మీద మాత్రమే ఆధారపడట్లేదని, ఈటీఎఫ్‌లే మార్కెట్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంటున్నారు.



# శ్రీవారితో ఆటలాడడం మానుకోండి

- లేకుంటే భూస్థాపితం కాక తప్పదు
- వైసిపికి మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరిక

**అమరావతి,జనవరి30:** తిరుమల వేంకన్న స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోందని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ తెలిపారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడడమే గాకుండా దానిని బుకాయించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన వైసిపి నేతలను హెచ్చరించారు. ఇప్పపికే భక్తులు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ స్థానాలు 151 నుంచి 11కు పడిపోయిన వైసీపీకి ఇదొక ఉదాహరణ అని ఆ పార్టీ నేతలకు ఆయన గుర్తుచేశారు. ఇకనైనా దేవుడితో ఆటలాపితే వాళ్లకే మంచిదంటూ హితవు పలికారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..చేసిన మహా పాపాన్ని కప్పి పుచ్చుకునేందుకు వైసీపీ నేతలు చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలంతా చూస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం పదే పదే తిరుమల శ్రీవారినే టా÷-గ్గ÷ట్ చేయటానికి కారణాలేమిటంటూ వైసీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు. గతంలో వైఎస్ఆర్ సైతం ఏడుకొండలను ఐదు కొండలంటూ భక్తుల మనోభావాలు దెబ్బతీశారని గుర్తు చేశారు. తిరుమల కల్తీ లడ్డూపై సాక్షి ఛానల్ ఇచ్చిన క్లీన్ చిట్‌ను ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్) ఇచ్చినట్టుగా వైసీపీ ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటని ఆయన అభివర్ణించారు. తిరుమల శ్రీవారిపై వైఎస్ జగన్ అండ్ కో ఎందుకింత కక్షగట్టిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై దర్యాప్తు చేసిన సిట్ పూర్తి స్థాయి నివేదిక వస్తే.. వైసీపీ నేతలకు గుండెపోటులు వస్తాయని సుభాశ్ జోస్యం చెప్పారు. వైఎస్ జగన్‌కు డిక్లరేషన్ ఇవ్వకుండా ఆలయానికి వెళ్లటం, ప్రసాదాన్ని తక్కువ చేసి మాట్లాడటంతో పాటు గుడికి వెళ్లకుండానే సెట్టింగులు వేసుకోవటం అలవాటుగా పెట్టుకున్నారంటూ వాసంశెట్టి మండిపడ్డారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మనుషులు.. తిరుమలలో ఖాళీ మద్యం బాటిళ్లు పెట్టి అడ్డంగా దొరికారని విమర్శించారు. కల్తీ జరిగిందని సిట్ నివేదికలో నిర్ధారణ అయినా సంబరాలు చేసుకోవటానికి సిగ్గుందా అంటూ వైసీపీ నేతల తీరును ఎండగట్టారాయన. దేశభక్తి లేదని ఎలాగూ తెలిసిందేనని.. తిరుమల తిరుపతి దేవస్థానం అంటే ఎందుకంత కోపమో చెప్పాలంటూ మాజీ సీఎంను మంత్రి ప్రశ్నించారు.

# స్వాట్ కమాండో హత్య కేసులో దర్యాప్తు

- రికార్డు చేసుకో.. మీ అక్కను చంపేస్తున్నా
- బావమరదికి ఫోన్ చేసి మరీ భార్యను చంపిన దుర్మార్గుడు

**న్యూఢిల్లీ,జనవరి30:** దేశ రాజధాని నగర పోలీసు విభాగంలో స్వాట్ కమాండోగా పనిచేస్తున్న కాజల్ చౌధరి(27)ని ఆమె భర్త అంకుర్ డంబెల్‌తో కొట్టి చంపిన కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. మృతురాలి సోదరుడు నిఖిల్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. హత్యకు సంబంధించిన పలు కీలక విషయాలు వెల్లడించాడు. 'హత్యకు ముందు నా సోదరి కాల్ చేసి, తన భర్త వేధిస్తున్నట్లు చెప్పింది. అదే సమయంలో అక్కడే ఉన్న అంకుర్ ఆమె నుంచి ఫోన్ లాక్కొని రికార్డు చేసి పెట్టుకో.. పోలీసులకు ఆధారంగా పనికొస్తాయి. మీ అక్కను చంపుతున్నా అని బెదిరించాడు. ఆ సమయంలో అతడిని ఎంత సముదాయించడానికి ప్రయత్నించినప్పటికీ నా మాటలు వినలేదు. కొంతసేపటి తర్వాత అంకుర్ కాల్ చేసి, కాజల్ చనిపోయిందని.. గాజియాబాద్ ఆస్పత్రికి వచ్చి చూసుకొమ్మని చెప్పాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి ఆస్పత్రికి వెళ్లగా గర్భిణి అయిన నా సోదరి మృతిచెంది ఉందని సోదరుడు నిఖిల్ బావురుమన్నాడు. 2023లో అంకుర్‌తో కాజల్ వివాహం అయిన సమయంలో పెద్ద మొత్తంలో కట్నం ఇచ్చామని, అయినా అత్తింటివారు అదనపు కట్నం కోసం తన కుమార్తెను వేధించేవారని మృతురాలి తల్లి ఆరోపించింది. రక్షణశాఖలో క్లర్కుగా పనిచేస్తున్న అంకుర్‌కు ఆర్థికపరమైన అంశాల్లో భార్య కాజల్‌తో తరచూ గొడవలు జరిగేవి. ఈ నెల 22న దంపతుల మధ్య గొడవ తీవ్రరూపం దాల్చడంతో విచక్షణ కోల్పోయిన అంకుర్ ఆమెపై దాడిచేసి, డంబెల్‌తో తలపై కొట్టాడు. తీవ్రంగా గాయపడిన కాజల్ గాజియాబాద్ ఆసుపత్రిలో అయిదు రోజులు మృత్యువుతో పోరాడి మంగళవారం మృతి చెందగా.. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంకుర్‌ను అరెస్టు చేసిన పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీలోని మోహన్ గార్డెన్ ప్రాంతంలో కాజల్-అంకుర్ నివాసంలో ఈ ఘటన జరిగింది. భర్త.. నిందితుడైన అంకుర్ తన భార్య కాజల్ తలని తలుపు ఫ్రేమ్‌కు బలంగా కొట్టి, ఆపై బరువైన డంబెల్ తో ఆమె తలపై దాడి చేశాడు. దాడి సమయంలో కాజల్ నాలుగు నెలల గర్భిణీ. ఆసుపత్రిలో ఐదు రోజులపాటు మృత్యువుతో పోరాడి, జనవరి 27న కమాండో కాజల్ కన్నుమూశారు. కట్నం వేధింపులే తమ బిడ్డ హత్యకు ప్రధాన కారణమని కాజల్ కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. నిందితుడు అంకుర్ చౌదరి కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖలో క్లర్కుగా పనిచేస్తున్నాడు. పెళ్లిలో బుల్లెట్ బైక్, బంగారం ఇచ్చినప్పటికీ, కారు ఇవ్వలేదని అతను తరచూ కాజల్‌ను వేధించేవాడని తెలుస్తోంది. పోలీసులు.. నిందితుడు అంకుర్ చౌదరిని అరెస్ట్ చేసి తీహార్ జైలుకు పంపారు. ముందుగా హత్యాయత్నం కేసు నమోదు చేసిన పోలీసులు..

## 7వ వార్డు ఏఐఎంఐఎం అభ్యర్థిగా షేక్ ఫయాజ్ నామినేషన్



**నారాయణఖేడ్ జనవరి 30 :** మున్సిపాలిటీ 7వ వార్డు నుండి ఆల్ ఇండియా మజ్లిస్ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పార్టీ అభ్యర్థిగా షేక్ ఫయాజ్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆయన మద్దతుదారులతో కలిసి ఎన్నికల అధికారుల కార్యాలయానికి చేరుకుని నామినేషన్ సమర్పించారు. ఈ సందర్భంగా షేక్ ఫయాజ్ మాట్లాడుతూ, 7వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలు తనపై నమ్మకం ఉంచి ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. నామినేషన్ కార్యక్రమంలో ఏఐఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

**-మద్నూర్ మున్నూరు కాపు అధ్యక్షులుగా పాకల్ వార్ సాయిలు**





**మద్నూర్: జనవరి 30,:** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్ర గ్రామ సంగం నూతన కమిటీ ఎన్నికలు శుక్రవారం రోజున ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికలు మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు సారంగలవార్ గంగారం ఆధ్వర్య ంలో ఎన్నికల అధికారిగా బి.దయానంద్ నిర్వహణలో ఎన్నికలు ప్రశాంత వాతా వరణంలో జరిగాయి. అధ్యక్షునిగా పాకల సాయిలు, ప్రధాన కార్యదర్శిగా చౌలవార్ అనిల్, సంగం యూత్ అధ్యక్షునిగా బొగ్గుల సంజు, గ్రామ సంఘం గౌరవ అధ్యక్షులుగా ప్రస్తుత గ్రామ ఉపసర్పంచ్ వట్నాల రమేష్ ను ఎన్నుకున్నారు. గ్రామ సంగం ఉపాధ్యక్షులుగా కంచిన్ యాదవ్రావు, గడ్డివార్ తుకారాం, జాయింట్ సెక్రెటరీగా రిటైర్డ్ కండక్టర్ గంగారం ,వడ్డేవారు వెంకన్న, కోశాధికారిగా రౌతు వార్ నాగనాథ్ ఈ నూతన కమిటీలో పలు వురిని సలహాదారులుగా నియమించారు. గ్రామ కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నిక జరగడానికి సహకరించుకున్న ప్రతి ఒక్కరికి
మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు సారంగలవార్ గంగారాం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సంద ర్భంగా నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన సాయిలు,అనిల్ మాట్లాడుతూ.. ము న్నూరు కాపుల సమస్యలపై పోరాడుతామని సంఘం అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని తెలిపారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థి మోహీద్ పటేల్ నామినేషన్ దాఖలు



**నారాయణఖేడ్ జనవరి 30 :** మున్సిపాలిటీ 12వ వార్డు నుంచి ఎంఐఎం పార్టీ అభ్యర్థిగా, నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మోహీద్ పటేల్ తన నామినేషను దాఖలు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గతంలోనూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేశానని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తనను 12వ వార్డు కౌన్సిలర్గా గెలిపిస్తే వార్డు మరియు మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని, 12వ వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఎనిమిదవ వార్డు అభ్యర్థిగా వర్తియే జ్యోతి రాందాస్



**రంగారెడ్డి జిల్లా,ఇబ్రహీంపట్నం, జనవరి 30 :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శు క్రవారం స్థానిక ఎనిమిదవ వార్డు వార్డు మెంబర్ అభ్యర్థిగా వర్త్యే జ్యోతి రాందాస్ నామినేషన్ వేశారు. ఎనిమిదో వార్డు శ్రీనగర్ కాలనీ మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అధిక సంఖ్యలో వార్డు ఓటర్లతో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి జ్యోతి రాందాస్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి ప్రజాక్షేత్రంలోనే ఉన్నామని, పేదల కు ఏ సమస్య వచ్చిన ధనవంతు సహాయాన్ని చేస్తూనే ఉన్నానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆశీస్సులు తనపై ఉన్నాయని, అభివృద్ధికి వార్డు ప్రజలకై అన్ని విధాల సహాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. సేవే లక్ష్యంగా ముందుకెళ్తున్న మాకు వార్డు మెంబర్ గా ఒక అవకాశాన్ని ఇచ్చి చూడాలని మరింత సేవకై కంకణం కట్టుకొని రుణం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసోజువిష్ణు చారి,ఆముదాల యాదగిరి జగదీష్ నాగేష్ శ్రీశైలం జంగయ్య అశోక్ పల్లాటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడానికి ప్రజా దర్బార్

- పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర
- పార్వతీపురం మన్యం జిల్లా జనవరి 30 మన లక్ష్యం






**పార్వతీపురం :** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కు పార్వతీపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను వినతుల రూపంలో అందించారు. పెన్షన్లు, రోడ్లు, కాలువలు, గృహాలు, ఉద్యోగాలు, రుణాలు, వీధిలైట్లు, పైపు లైన్లు తదితర సమస్యలపై వినతులు అందించారు. కొన్ని వినతులు పరిశీలించి తక్షణమే వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి విన తిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ధ్యేయంగా అంకిత భావంతో వైద్య సేవలందించాలి


- రోగికి అందించే వైద్య సేవలు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో నమోదు తప్పనిసరి
- డిఎంహెచ్ఓ డాక్టర్లి భాస్కరరావు



**పార్వతీపురం మన్యం జిల్లా. జనవరి 30.:** కురు పాం,జనవరి30: ప్రజారోగ్యమే ధ్యేయంగా అంకితభావంతో వైద్య సేవలందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. మొండెంఖల్లు, నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి శు క్రవారం మొండెంఖల్లు పిహెచ్సీ లో సమీక్ష జరిపారు. ఆరోగ్యకార్యక్రమాల ప్రగతి నివేదికలను ఆ యా సచివాలయ గ్రామాల వారీగా పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు. ముఖ్యంగా గర్భిణీల ఆరోగ్య సంరక్షణ, ఎంసిపి కార్డులో వివరాల నమోదు తీరు, హైరిస్క్ గర్భిణీల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు,పర్యవేక్షణలో జాప్యాన్ని గుర్తిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ బుధ,శని వారాల్లో టీకా సెషన్స్ తప్పకుండా నిర్వహించి గడువులోగా పిల్లలకు టీకాలు వేయాలని ఆదేశించారు. ఎమ్ఆర్ 1, ఎంఆర్ 2 శత శాతం ఉండాలన్నారు. ఆసుపత్రిలో ప్రతీ రోగికి అందజేసే వైద్య సేవలను ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు చేయాలని ఆదేశించారు. తద్వారా ఏ ఆసుపత్రిని సందర్శించినా సిటిజన్ అభా నంబర్ తో రోగి యొక్క గత ఆరోగ్య సమాచారం తెలుసుకునే వీలుంటుందని,త్వరితంగా వైద్య సేవలు అందించేందుకు ఈహెచ్ఆర్ దోహద పడుతుందన్నారు. వైద్యాధికారులు ప్రతీ వారం వైద్య సిబ్బందితో సమీక్ష జరిపి ఆరోగ్య నివేదికలపై పురోగతికై కృషి చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ కెవిఎస్. పద్మావతి, ప్రోగ్రాం ఆఫీసర్ డా. సూర్యకౌశిక్, వైద్యాధికారులు డా.వెంకటేష్, డా. వల్లి, డా. సాహితి, డా. నిహారిక , ఆరోగ్య పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఫిర్యాదులపై స్పందన కరువు

**-జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు: స్టూడెంట్ కన్వీనర్ ఎద్దు రాహుల్**




**వరంగల్ జిల్లా: 30 జనవరి** వరంగల్ జిల్లాలో పలు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ అనుమతులను విస్మరిస్తూ పాఠశాలలు నిర్వహిస్తున్నారు. తాజాగా పర్వతగిరి మండలం, ఏనుగల్లు గ్రామంలోని శ్రీ సాయి విద్యా లయం పేరుతో సన్ షైన్ ప్లేవే స్కూల్ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారు. విద్యాశాఖలో ఒక పాఠశాలకు పర్మిషన్ ఉంటే మరో పాఠశాలను కూడా పేర్లు మారుస్తూ నిర్వహించడం పట్ల కొన్ని రోజుల క్రితం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 వరంగల్ జిల్లా స్టూడెంట్ కన్వీనర్ ఎద్దు రాహుల్ వరంగల్ జిల్లా కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో అనుమతులు లేకుండా పాఠశాలను నడపడంతో పాటు ఎటువంటి జాగ్రత్తలు, నియమ నిబంధనలు పాటించకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థుల రవాణా విషయంలో సైతం ఎటువంటి బస్సులను ఉపయోగించకుండా ట్రక్కులు, ఆటోలను వాడు ^న్నట్లు వెల్లడించారు. రోజులు గడుస్తున్న ఇచ్చిన ఫిర్యాదుపై స్పందన రాకపోవడంతో విద్యార్థుల పట్ల విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వహించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి సంబంధిత పాఠశాలపై చర్యలు తీసుకోవాలా డిమాండ్ చేశారు.


# గార్ల మండలంలో జనవరి 31న సీఎం కప్ క్రీడలు

**-క్రీడల్లో పాల్గొనాలని యువతకు ఎంపీడీవో మంగమ్మ పిలుపు**



**గార్ల:జనవరి30,** గార్ల మండలంలో జనవరి 31 తేదీన సీఎం కప్ క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మంగమ్మ తెలిపారు.ఈ క్రీడలను విజయవంతం చేయాలని మండల యువతీ యువకులను ఆమె విజ్ఞప్తి చేశారు.స్థానిక శ్రీ వేట వెంకటేశ్వర స్వామి స్టేడియం (మర్రిగూడెం)గార్లలో ఈ పోటీలు జరగనున్నాయని తెలిపారు. అండర్--16, అండర్--20 వయస్సు గల బాల బాలికలకు ఈ క్రీడల్లో పాల్గొనే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు.ఈ సీఎం కప్ క్రీడల్లో కబడ్డీ, కో-కో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ నాలుగు క్రీడలకు సంబంధించిన క్రీడాకారులు సీఎం కప్ లింక్ ద్వారా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.గార్ల మండల యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రీడల్లో పాల్గొని మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.క్రీడలకు సంబంధించిన మరిన్ని వివరాలకు గుగులోతు శ్రీను (పీడీ) -- 9908119123, ఈసం పద్మ (పీడీ) -- 9441835791లను సంప్రదించాలని తెలిపారు.

# 27 గోవుల అక్రమ తరలింపుపై కేసు నమోదు






**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు జనవరి 30 :** సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోవులను అక్రమంగా తరలిస్తున్న ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. నమ్మదగిన సమాచారం మేరకు, పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించగా అనుమతి లేకుండా, క్రూరత్వంతో మొత్తం 27 గోవులను ఒక వాహనంలో తరలిస్తున్నట్లు గుర్తించారు.
తనిఖీలో గోవుల తరలింపుకు సంబంధించిన చట్టబద్ధమైన పత్రాలు లేకపోవడంతో, తరలింపు వాహనాన్ని స్వాధీనం చేసుకుని, ఘటనలో పాల్గొన్న 3 వ్యక్తులను అరెస్ట్ చేశారు.
ఈ ఘటనపై పశు క్రూరత్వ నిరోధక చట్టం, ఇతర సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న గోవులను సురక్షితంగా సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు పోలీసులు మన లక్ష్యం న్యూస్ కు తెలిపారు. కేసుపై పూర్తి విచారణ కొనసాగుతోందని పేర్కొన్నారు.

# రావుక విమల్ కుమార్ జైన్ జన్మదిన వేడుక జరుపుకున్న నాయకులు



గార్ల: జనవరి 30, : గార్ల మండల స్థానిక నెహ్రూ సెంటర్ నందు భారతీయ జనతా పార్టీ గార్ల మండల అధ్యక్షులు నక్క శివకృష్ణ ఆధ్వర్యంలో, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రావుక విమల్ కుమార్ జైన్ జన్మదిన వేడుక సందర్భంగా, నెహ్రూ సెంటర్ లో బాణాసంచా పేల్చి వారితో బర్త్డే కేక్ కట్ చేయించి స్వీట్లు పంచి, జన్మదిన వేడుక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించరు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులు గార్ల మండల బిజెపి పార్టీ 8వ వార్డు మెంబర్, గూగులోత్ భారతి బిజెపి పార్టీ గార్ల మండల ప్రధాన కార్యదర్శి గోనె సాయి కృష్ణ, గార్ల మండల నాయకులు జక్క సత్యనారాయణ, గుగులోత్ దేవ, వాంకుడోత్ వీరియా నాయక్, మచ్చ విజయ్, గుగులోత్ రాంబాబు, వట్టికూటి వీరస్వామి, వివిధ పార్టీ నాయకులు, కందునూరి శీను, గిన్నారపు మురళి, కృష్ణారెడ్డి, మార్గం యశ్వంత్, బొందిల జయంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాడే వారికీ పట్టం కట్టండి సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్




సిర్పూర్(టి) జనవరి 30, :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాఆసిఫాబాద్ పురపాలక ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడే వారికి పట్టం కట్టాలని, సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గం దీనికార్ పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ..నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే అభ్యర్థులను సిపిఎం పార్టీ నుండి ఎన్నికల వారిలో నిలబెట్టడం జరిగిందని అన్నారు. వారిని గెలిపించుకోవాలని అన్నారు. ప్రశ్నించే గొంతు కలను ఆశీర్వాద్ జిల్లా స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించి పాలకవర్గం లోకి పంపించాలని కోరారు. లౌకిక భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవడం ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం అని అన్నారు. ఆసిఫాబాద్ మున్సిపల్ సందీప్ నగర్ 10వ వార్డ్ నుండి సిపిఎం పార్టీ ఎన్నికల భారీలో ఉన్నారని ప్రజలు తప్ప కుండా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్,శాఖ కార్యదర్శి దుర్గం నిఖిల్ , నాయకులు వడ్లూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు .

# పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా కోనాపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న చెన్నారావుపేట తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ అబిద్ అలీ**




చెన్నారావుపేట: 30 జనవరి :వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు పౌర హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ంలోని గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నారావుపేట తహసిల్దార్ దిలావర్ మహమ్మద్ అబిద్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:గ్రామాలలో ఉన్న దళితులను మిగతా కులాలకు చెందిన వారు అంటరాని వారిగా చూడవద్దన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానమే అని అన్నారు. ఒకవేళ కులం పేరుతో చిన్న చూపు చూసినట్లయితే వెంటనే సమాచారం అందించాలని, వారి హక్కులకు బంగారం కలిగించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అంటరానితనం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ గ్రామ సర్పంచ్ మైదాన్ రాకేష్ మాట్లాడుతూ: పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, దళిత సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరు రాజకీయంగా, విద్యా ఉద్యోగపరంగా ఎదగాలని తద్వారా సమాజంలో కుల నిర్మూలన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, హెచ్ డబ్ల్యు ఓ మల్లమ్మ, ఏపీఓ అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, గిర్ధావర్ రషీద్, జునియర్ సహాయకులు అంజాద్ ఖాన్, ఉప సర్పంచ్ మండల నర్సింహారాములు, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు నీటిని పాలేరుకు తరలించడం సరియైన పద్ధతి కాదు

**-మున్నేరు జలసాధన కమిటీ**



గార్ల :జనవరి 30 :మున్నేరు జలసాధన కమిటీ కో- కన్వీనర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టెబోయిన శ్రీనువాస్ అధ్యక్షతన గార్ల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో మున్నేరు జల సాధన కమిటీ సమావేశం శుక్రవారంఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు పంటలు పండడానికి పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న భూములకు పుష్కలంగా నీరున్నటువంటికి మళ్లీ పాలేరు జలాశయానికి మున్నేరు నీళ్లను తరలించడం కోసం జీవో నెంబర్ 98 ద్వారా మున్నేరు టు పాలేరు లింక్ కెనాల్ను చేపట్టి ఈ ప్రభుత్వం ఈ ప్రాంత భూములను ఎడారిగా మార్చే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన అన్నారు, ఈ కెనాల్ నిర్మాణాన్ని తక్షణమే రద్దుచేసి... గతలో ప్రభుత్వ ఇచ్చిన జీవో నెంబర్ 1076 ప్రకారం రెండేళ్లగడ్డ దగ్గర మున్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ఆయన కోరారు, పాలేరు మున్నేరు లింకు కెనాల్ నిలుపుదల కోసం మున్నేరు జలసాధన కమిటీ, రైతులు,ప్రజలందరూ కలిసి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించుకొని ప్రజా ఉద్యమం చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నేరు జలసాధన కమిటీ కో - కన్వీనర్స్ పానుగంటి రాధాకృష్ణ, కందునూరు శ్రీనివాస్, గిన్నారపు మురళితారకరామారావు,
జడ సత్యనారాయణ, కత్తి సత్యం, నక్క శివకృష్ణ, ఇర్రి రవి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కీడాకారులకు వాలీబాల్ కిట్లు పంపిణి... తాజా,సర్పంచ్ మేకల పోశక్క, మాజీ,సర్పంచ్ మేకల ప్రసాద్ సర్పంచులు



కొమరం బీమ్ ఆసిఫాబాద్:జనవరి 30,
:కొమరంబీమ్ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండల కేంద్రంలో తాజా మాజీ చింతల మానేపల్లిమేకల పోషక్క, సర్పంచ్ మేకల ప్రసాద్ ఆధ్వర్యంలో 8వ వార్డు
మెంబర్ గా ఎన్నికైన జాడి జయసుధ - దివాకర్ వాలీబాల్ క్రీడాకారులకు వాలిబాల్, కిట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పుంజారి సాయి, మేకల సతీష్,
పుంజారి సతీష్, చప్లే అంజన్న,
టోమ్ బిరే మనోహర్, సంజీవ్,
కొండపల్లి సుధాకర్, లోకోండి
నవీన్, దుర్గం తిరుపతి,
తదితరులు పాల్గొన్నారు.

# ఆ చెల్లి గ్రామపంచాయతీ నర్సరీలో సెక్రెటరీ మౌనికతో కలిసి నార్లను నాటిన సర్పంచ్ రజిని మహేష్





సిర్పూర్ (టి) జనవరి 30, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని అత్యల్లి గ్రామపంచాయతీ పరిధి లో ఉన్న నర్సరీలో పంచాయతీ సెక్రెటరీ మౌనిక తో కలిసి నార్లను నాటిన సర్పంచ్ రాచేర్ల రజిని మహేష్, అనంతరం వీరు మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నర్సరీలో నీలగిరి,దానిమ్మ, చామంతి,రావి, నిద్రగన్నేరు, ఫెల్తో ఫామ్ మొక్కల నారును నాటడం జరిగిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ జాడే నానాజీ, గ్రామపంచాయతీ వర్కర్లు శ్రీను పోషమల్లు నారాయణ పాల్గొన్నారు.

# నందిగాం గ్రామంలో చురుకుగా పారిశుధ్య పనులు చేస్తున్న వార్డు సభ్యులు



కొమరంబీమ్ఆసిఫాబాద్:జనవరి 30, :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గము పెంచికల్ పేట్ మండలం పరిధిలోని కమ్మర్ గాం గ్రామపంచాయతీ లోని నందిగాశీ లో పారిశుధ్య కార్మికులతో బావి లో బ్లీచింగ్ పౌడర్, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ని శుభ్రం, బ్లీచింగ్ పౌడర్ తో ట్యాంక్ ని కాడిగిరు పారిశుధ్య కార్మికులతో పనులు చెశారు. నూతన పాలక వర్గం గ్రామాలలో పారిశుధ్య కార్మికులు చెస్తున్నారు. గ్రామభివృద్దె, పరిసరాల శుభ్రత మా ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో
6 వ వార్డ్ సభ్యులు ఆలం బానయ్య 5 వ వార్డ్ సభ్యులు మడె ముత్తక్క గణేష్
తలండి చంద్రయ్య,సిడాశీ భాస్కర్, మడప తిరుపతి తోరేం వెంకటి, తోరేం మదునయ్య తదితరులు పాల్గోన్నారని ఒక ప్రకటన లో పేర్కొన్నారు.

# డాక్టర్ వి.గణేశ్వర రావు కు ఘన సత్కారం



పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు జనవరి 30 గతంలో కేవలం 5 రూపాయలకే వైద్యాన్ని పేదలకు అందించారు. సాలూరు కి చెందిన లెజెండ్ డాక్టర్ వి.గణేశ్వరావు కి రాష్ట గవర్నర్ ఏట్ హోమ్ కార్య క్రమానికి రిపబ్లిక్ డే సందర్భంగా అమరావతి నుంచి ఆహ్వానం వచ్చింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గణేష్ కి గవర్నర్ ప్రత్యేకం గా పిలిచి సంభాషించారు. శ్రీ రామచంద్ర మిషన్ అభ్యాసులు పిరిడి రామకృష్ణ, సి. రామకృష్ణారెడ్డి, జరజాపు రమేష్, కొసన త్రినాధ, పిరిడి మాలతి, ఎస్. ఈశ్వరమ్మ, ఎస్. పార్వతి, శ్రీరామచంద్ర మిషన్ సభ్యులు సన్మానం చేశారు. డాక్టర్ హేమా నాయక్ పాల్గొన్నారు.

# మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించిన చందన కుమార్ గౌడ్ దంపతులు



ఆమనగల్లు, జనవరి 30 : ఆమనగల్ మండల కేంద్రంలోని అయ్యప్ప కొండ దగ్గర ఉన్న రామలింగేశ్వర స్వామి దేవస్థానం యందు అమనగల్లు మున్సిపాలిటీకి చెందిన గుండ్రాతి చందన కుమార్ గౌడ్ దంపతులు శుక్రవారం జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం శివ స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో గురుస్వామి గాజుల పుల్లయ్య, బివిఆర్ వెంకటేష్ గురు స్వామి అశోక్, పాతకోట రాజు, దేవరాజు, బొల్లు గణేష్, పల్లె బాలస్వామి గౌడ్ పూసల సాయి, జంగయ్య, కత్తి స్వామి పల్లె సైదులు గౌడు గోవర్ధన్, చరణ్, అజయ్, పల్లె గిరి గౌడ్ మహేష్ ,యాదగిరి ,శ్రీను ,మహేష్ ,శివ, స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# మట్టంపల్లి లో దోమల మందు పిచికారీ చేయించిన సర్పంచ్ వీరలక్ష్మి -పాపయ్య





మఠంపల్లి :జనవరి 30, సూర్యాపేట జిల్లా మఠంపల్లి గ్రామంలో లో సర్పంచ్ ఏసుమల్ల వీరలక్ష్మి పాపయ్య ఆధ్వర్యంలో దోమల మందు పిచికారీ చేయిం చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్ప ంచ్ కొత్తపల్లి శౌరి వార్డ్ మెంబర్స్ వల్లపు దాసు జోష్ కాటిపల్లి నాగ రాజు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు దగ్గుపాటి రత్నం. కందులు పెద్ద మోష. ఏసుమల్ల రాము లు. సైదులు. యరమళ్ళ అశోక్. తదితరులు పాల్గొన్నారు.

శనివారం,
జనవరి 31, 2026


హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సూర్య ఆస్పత్రి యజమాన్యం

- నకిలీ డాక్టర్లతో వైద్యం అందిస్తూ.. కాసులు దండుకుంటున్న వైనం
- అనుమతులు లేకుండా ల్యాబ్ నిర్వహణ
- నకిలీ రిపోర్టుతో బయటపడ్డ ఆస్పత్రి బాగోతం
- ఆస్పత్రిని సీజ్ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని
- బాధిత కుటుంబ సభ్యుల డిమాండ్
- హాస్పిత్రి ముసుగులో నకిలీ డాక్టర్ల దందా






LABORATORY REPORT

Name : Master. DEVANSH — Age / Gender : 3Y3M8D / Male
No : IP9820004400 — MR No : MR9820012658
Info : General/201/2 — Req Date : 30-01-2026 07:21 AM
...ted On : 30-01-2026 07:23 AM — Printed Date : 30-01-2026 07:23 AM
Dr. Peadiatrics S | MBBS, DNB, (PEADIATRICS)

DEPARTMENT OF HAEMATOLOGY
BLOOD GROUP & RH TYPE

| Test Name | Result | Units | Reference Range |
|---|---|---|---|
| GROUP | A +VE | | |
| ...E | POSITIVE | | |

M.Mallikarjun
PATHOLOGIST
Authorised Signature


PATIENT NAME : Mast.DEVANSH — AGE/SEX : 03 Yrs/MALE
LAB REF NO : 1383 — DATE : 29/01/2026
REF. DOCTOR : SURYA HOSPITAL — TIME : 12:23:47 PM

BLOOD GROUPING REPORT

| INVESTIGATION | | RESULT |
|---|---|---|
| BLOOD GROUP | : | "B" |
| Rh(D) TYPING | : | POSITIVE(+Ve) |

NOTE : Please Correlate Clinically if necessary kindly discuss.

LAB INCHARGE

---- END OF REPORT ----

**చౌదర్‌గూడ జనవరి 30 :** అనుమతులు లేకుండా ఆస్పత్రి నిర్వహిస్తూ నకిలీ డాక్టర్లతో వైద్యం చేయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సూర్య ఆసుపత్రి యాజమాన్యం, అనుభవం లేని వ్యక్తులతో డయాగ్నోసిస్ సెంటర్ నిర్వాహన తప్పుడు రిపోర్టుతో బయటపడ్డ ఆసుపత్రి బాగోతం బాధితులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా చౌదర్‌గూడ మండలం లాల్‌పాడ్ గ్రామంలో నకిలీ అనుమతులతో నిర్వహిస్తున్న సూర్య చిన్నపిల్లల జనరల్ ఆస్పత్రిలో సామాన్య ప్రజల ప్రాణాల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు. డాక్టర్ బి. రామకృష్ణ పేరు మీద అనుమతులు పొంది. ఆర్ఎంపీ డాక్టర్లతో అభం శుభం ఎరగని పసిపిల్లలకు చికిత్స చేస్తూ కాసులు దండుకుంటున్నారు. గురువారం దేవాన్ష్ అనే మూడు సంవత్సరాల బాబు అనారోగ్యనికి గురవడంతో చికిత్స పొరకు సూర్య ఆసుపత్రికి తీసుకురాగా టెస్టులు చేయాలని చెప్పి బ్లడ్ టెస్ట్ చేసి బ్లడ్ గ్రూప్ డి పాజిటివ్ గా రిపోర్ట్ ఇచ్చారు. అంతేకాకుండా బాబుకు డెంగ్యూ మలేరియా, సోకాయని, ప్లేట్లెట్స్ పడిపోయాయని అబద్ధాలు చెప్పి తల్లిదండ్రులను బహ భ్రాంతులకు గురిచేసి రూ. 5,000 కడితేనే అడ్మిట్ చేసుకుంటామని, లేదంటే ప్రాణానికే ప్రమాదమని బ్లాక్ మెయిల్ కు దిగారు.

**- బాబు అసలు గ్రూపు ఏ పాజిటివ్**

దేవాన్ష్ అనే మూడు సంవత్సరాల బాబు, అసలు బ్లడ్ గ్రూపు ఏ పాజిటివ్, అని స్టార్ కిడ్స్ డయాగ్నోసిస్ సెంటర్, షాద్నగర్ వారు, రిపోర్ట్ ఇవ్వడం జరిగింది కానీ లాల్బాడ్ లో ఏర్పాటు చేసిన సూర్య ఆసుపత్రి వాళ్ళు మాత్రం ఆ రిపోర్టుకు భిన్నంగా బి పాజిటివ్గా రిపోర్ట్ ఇవ్వడం అంతటితో ఆగకుండా పేషంటు తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేశారంటూ తల్లిదండ్రులు ఆరోపించారు.

**- అవగాహన అనుమతులు లేకుండా అన్నీ అక్రమాలే**

సూర్య హాస్పిటల్‌లో నడుస్తున్న బ్లడ్ టెస్టింగ్ ల్యాబ్‌కు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవు. కనీసం టెక్నీషియన్ కూడా లేని ఆ ల్యాబ్‌లో నకిలీ ల్యాబ్ టెక్నీషియన్లు రిపోర్టులు తయారు చేస్తూ రోగులను దోచుకుంటున్నారు. షాద్‌నగర్, లోని స్టార్ కిడ్స్ హాస్పిటల్‌లో పరీక్ష చేయించగా బాబుకు అసలు ఏ రోగమూ లేదని, కేవలం వాతావరణ మార్పుల వల్లే జ్వరం వచ్చిందని తేలడంతో ఈ హాస్పిటల్ దందా బట్టబయలైంది.

**- నకిలీ డాక్టర్ 'మల్లేష్' మళ్ళీ ప్రత్యక్షం**

గతంలో 2019లో అమృత హాస్పిటల్‌లో నకిలీ డాక్టర్‌గా చలామణి అవుతూ పట్టుబడిన మల్లేష్ అనే వ్యక్తిపై అప్పటి డిప్యూటీ డిఎంఎచ్ఓ కఠిన చర్యలు తీసుకున్నారు. ఆనాడు అమృత హాస్పిటల్‌ను సీజ్ చేసినా, బుద్ధి మారని సదరు నకిలీ డాక్టర్ ఇప్పుడు సూర్య హాస్పిటల్ ముసుగులో మళ్ళీ పసిపిల్లలకు ఇంజెక్షన్లు ఇస్తూ ప్రమాదకరంగా మారాడు. వేరొక డాక్టర్ లైసెన్స్‌ను అడ్డం పెట్టుకుని ఈ దోపిడీ సాగిస్తున్నట్లు బాధితులు గగ్గోలు పెడుతున్నారు.

**- తక్షణమే సీజ్ చేయాలి బాధితుల డిమాండ్**

ఒకరి పేరుతో అనుమతులు తీసుకుని, మరొకరు వైద్యం చేయడం.. అనుమతి లేని ల్యాబ్‌లు నిర్వహించడం.. తప్పుడు రిపోర్టులతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న సూర్య ఆసుపత్రి యాజమాన్యం బాగోతం జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంటనే స్పందించి, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,
ఈ 'మృత్యు కూపాన్ని' మూసివేయాలని బాధితులు కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద
ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# ముళ్ల పొదల్లో పసికందు మృతదేహం



**పరిగి జనవరి 31 :** నెలలు నిండని పసికందును ముళ్ళపదల్లో పడేసి వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు,విగత జీవిగా పడి ఉన్న పసికందును చూసి వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానిక ప్రజలు, వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ముళ్ల పొదల్లో నెలలు నిండని పసికందు కనిపించడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది. గుర్తుతెలియని వ్యక్తులు పసికందును పొదల్లో పడేసి వెళ్లినట్టు స్థానికులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పసికందును సమీప ఆసుపత్రికి తరలించారు. పసికందు మృతి చెందినట్లు సమచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పసికందును వదిలి వెళ్లిన వ్యక్తుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# ఎల్లుండే శక్తిమంతమైన లలిత జయంతి డోన్ట్ మిస్..



సకల శుభాలు ప్రసాదించే షోడశి జయంతిని ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం నాడు రానుంది. ఉదయ తిథి ప్రకారం ఆ రోజే దీన్ని జరుపుకొంటారు. లలితా జయంతి అని కూడా పిలుస్తారీ పర్వదినాన్ని. మాఘ పౌర్ణమి వేళ శ్రీ దేవి షోడశి పుట్టినరోజును జరుపుకొంటారు. ఈ రోజున భక్తులు శ్రీ యంత్ర పూజలు, శ్రీ విద్యా సాధనలు చేసి ఆధ్యాత్మిక ఎదుగుదల, అంతర్గత సామరస్యం, లలిత అమ్మవారి దివ్య ఆశీర్వాదాలు కోరతారు.హిందూ పంచాంగం ప్రకారం, మాఘ పౌర్ణమి తిథి ఫిబ్రవరి 1వ తేదీ తెల్లవారుజామున 5:52 నిమిషాలకు ప్రారంభమై 2వ తేదీ వేకువజామున 3:38 గంటలకు ముగుస్తుంది. 10 మహావిద్యలలో మూడవ మహావిద్యగా, షోడశి దేవిని శ్రీకుల సంప్రదాయంలో పూజిస్తారు. ఆమెను మహా త్రిపుర సుందరి, లలిత, రాజరాజేశ్వరి, బాలపంచదశి వంటి అనేక పేర్లతోనూ కొలుస్తారు.
మహా త్రిపురసుందరి అమ్మవారిని శ్రీయంత్రం రూపంలో పూజిస్తారు. షోడశి సాధన ఐహిక సుఖాలు (భుక్తి), మోక్షం (ముక్తి) రెండింటినీ ప్రసాదిస్తుందని నమ్ముతారు. పురాణాల ప్రకారం అమ్మవారు 16 దివ్య కళలను పరిపాలించే పరాశక్తి. షోడశి దేవి ఆరాధన భౌతిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలను చేకూరుస్తుంది. షోడశి జయంతి ప్రాముఖ్యత అనేక తాంత్రిక, ఆధ్యాత్మిక గ్రంథాలలో పొందుపర్చారు.షోడశి దేవి పంచవక్త్ర. అంటే అయిదు ముఖాలతో వర్ణిస్తారు. వీటిలో శివుడి అయిదు రూపాలైన తత్పురుష, సద్యోజాత, వామదేవ, అఘోర, ఈశానలను సూచిస్తాయి. అవి విశ్వ సమతుల్యత, చైతన్యానికి ప్రతీకలు. అమ్మవారు సూక్ష్మ, స్థూల, పరా, తురియ అనే నాలుగు రూపాలలో పూజలందుకుంటుంది. భక్తులను భౌతిక స్పృహ నుండి ఆధ్యాత్మిక జాగృతికి నడిపిస్తుంది. షోడశి దేవిని పూజించడం వల్ల కుటుంబంలో సామరస్యం, ఇంద్రియ నిగ్రహం, బలం, ఆధ్యాత్మిక స్పష్టత లభిస్తాయని భక్తులు విశ్వసిస్తారు.

# 12వ వార్డు అభ్యర్థి గా నామినేషన్ వేసిన గుండె పల్లి రామకృష్ణ రెడ్డి

- వార్డు అభివృద్ధే ప్రధాన లక్ష్యం - రామకృష్ణ రెడ్డి




**పరిగి, జనవరి 31:**
మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా గుండెపల్లి రామకృష్ణ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. నరేందర్ తో కలిసి నామినేషన్ కేంద్రంలో ఆయన అధికారికంగా తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.నామినేషన్ అనంతరం గుండెపల్లి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ, 12వ వార్డు ప్రజల అండదండలతో, వారి ఆశీర్వాదంతో మున్సిపల్ ఎన్నికల బరిలోకి దిగుతున్నానని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, సేవే లక్ష్యంగా పని చేస్తా, అదే స్ఫూర్తితో ముందుకు సాగుతానని ధీమా వ్యక్తం చేశారు. కాలనీలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, నీటి సమస్యలు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సమస్యలు వంటి అనేక ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటన్నారు. కాలనీవాసులు ఏ సమస్యతో తనను సంప్రదించినా, ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం జరిగే వరకు పోరాడుతా అన్నారు. 12వ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజీ పడకుండా, ప్రజల గొంతుకగా నిలుస్తానని స్పష్టం చేశారు. అభివృద్ధి కొనసాగాలంటే తనకు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు 12వ వార్డు ప్రజల మధ్యనే ఉంటానని గుండె పల్లి రామకృష్ణా రెడ్డి తెలిపారు.

# ఏలినాటి శని నుంచి విముక్తి... జమిందారులయ్యే రాశులు వీరే




శనిదేవుడు అంటే అందరూ భయపడతారు. కానీ ఎంతో మేలు చేస్తాడు. చేసిన కర్మల ప్రకారం ఫలితాలను ప్రసాదిస్తాడు. మంచి పనులు చేసినవారికి అంతకు రెట్టింపు స్థాయిలో అనుగ్రహ వర్షాన్ని కురిపిస్తాడు. ప్రతి రెండున్నర సంవత్సరాలకు ఒకసారి తన రాశిని మార్చుకుంటుంటాడు. కొందరు ఏలినాటి శని ప్రభావంతో బాధపడుతుంటారు. వీరి జాతకంలో శనిదేవుడు అశుభమైన స్థానంలో ఉంటే సమస్యలు తప్పవు. మార్చి 13వ తేదీన మీన రాశిలో శనిదేవుడు అస్తమిస్తున్నాడు. ఈ ప్రభావంతో కొన్ని రాశులకు అంతులేని మేలు కలుగుతోంది. వాటి వివరాలను తెలుసుకుందాం.
కుంభరాశిమీడియా రంగంలో ఉన్నవారు ఈ సమయంలో అద్భుతమైన ఫలితాలను పొందుతారు. మార్కెటింగ్ లాంటి రంగాల్లో ఉన్నవారికి ఆకస్మిక ధనలాభం ఉంది. ప్రధానంగా వీరి మాటల ప్రభావం ఊహించని స్థాయిలో ఉంటుంది. ఎదుటివారిని వీరు మెస్మరైజ్ చేస్తారు. అంతగా వీరి ప్రభావం ఎదుటివారిపై ఉంటుంది. కుంభరాశిలో ఇదే సమయంలో ఏర్పడుతున్న పంచగ్రాహి రాజయోగం కూడా ఈ రాశివారికి అదృష్టాన్ని మోసుకొస్తోంది.
తల్లిదండ్రులతో గతంలోకంటే ఇప్పుడు చాలా బాగుంటారు. అందరి మధ్య ప్రేమ పెరుగుతుంది. కీలకమైన నిర్ణయాలు తీసుకునే సమయంలో ఆలోచించి తీసుకుంటారు. భారీగా డబ్బును సంపాదిస్తారు. ఉద్యోగాల కోసం ఎదురుచూసేవారికి అద్భుతమైన అవకాశాలు తలుపుతడతాయి. సంతోషంగా ఉంటారు. సౌకర్యాలు కూడా ఊహించనిరీతిలో పెరుగుతాయి.
మీన రాశిఈ రాశివారికి ఆత్మవిశ్వాసం బాగా పెరుగుతుంది. దీంతో అన్ని పనులు సంపూర్ణంగా పూర్తిచేసి సమాజంలో మంచి పేరు తెచ్చుకుంటారు. అనుకుంటున్న పనులన్నీ ఎంతో సులభంగా పూర్తవుతాయి. భాగస్వామ్యంతో వ్యాపారం చేసేవారు విశేషమైన లాభాలను ఆర్జిస్తారు. దాంపత్య జీవితంలో ఉన్నవారు సంతోషంగా ఉంటారు. డబ్బులు భారీగా వస్తాయి. ఊహించనిస్థాయిలో సమాజంలో మంచి పేరు వస్తుంది.

# వాస్తు ప్రకారం ఇంటిని శుభ్రం చేయాలి.. అలా చేస్తే లక్ష్మీదేవి అనుగ్రహం



ఇంటి నిర్మాణానికి, వస్తువులకు వాస్తును పాటిస్తాం. అలాగే ఇంటిని శుభ్రం చేసే సమయంలో కూడా వాస్తును అనుసరిస్తే లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది. ధనవంతులవుతారు అని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇంటి నిర్వహణకు వాస్తులో ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. కొన్ని నియమాలు, జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. ప్రతికూల శక్తిని పారద్రోలి, సానుకూల శక్తిని తెచ్చుకోవాలంటే ఏమేం పాటించాలో తెలుసుకుందాం.ప్రధాన ద్వారం నుంచి ఇంటిని శుభ్రం చేయడం ప్రారంభించాలి.ఆ తర్వాత నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాలి.గదులను శుభ్రం చేసుకోవాలంటే సవ్యదిశలో శుభ్రం చేయాలి.
కొందరు రోజుకు 2 సార్లు ఇంటిని తుడుస్తారు.బ్రహ్మ ముహూర్తంలో తుడుచుకువడం చాలా మంచిది.దీనివల్ల సానుకూల శక్తి ఇంట్లోకి వస్తుంది. తెల్లవారుజామున 4.00 గంటల నుంచి 5.30 గంటల మధ్య ఇంటిని తుడుచుకోవాలి.ఇలా చేయడం చాలా శుభప్రదం.ఇల్లు తుడిచే సమ యంలో కల్లు ఉప్పు లేదంటే నిమ్మరసం కలపాలి. ఇది ప్రతికూల శక్తిని తొలగించి సానుకూల శక్తికి ఆహ్వానం పలుకుతుంది.కుటుంబంలో ప్రశాం తత ను కలిగిస్తుంది.కుటుంబ సభ్యుల మధ్య ప్రేమను పెంపొందిస్తుంది.మధ్యాహ్నం ఇల్లు తుడవకూడదు.లేదంటే ఉదయం 8.00 గంటల్లోపు తడుచు కోవచ్చు.ఇంటి సింహద్వారం ఎప్పుడూ శుభ్ర ంగా ఉండాలి.దీనివల్ల ఇంట్లో వచ్చే వివాదాలకు నివారణ ఉంటుంది. కుటు ంబంలో ఆహ్లాద కరమైన గంటల్లోపేచేయాలి.

# త్వరలో తిరోగమన శని వీరికి చూపిస్తుంది సంపదల గని




వేద జ్యోతిష్య శాస్త్రం ప్రకారం కర్మ దేవుడు, క్రమశిక్షణకు అధిపతి అయిన శని దేవుడు 2026 సంవత్సరం జూలై మాసం నుంచి డిసెంబర్ మాసం వరకు మీనరాశిలో తిరోగమనంలో తిరుగుతాడు. దాదాపు 30 సంవత్సరాల తర్వాత శని బృహస్పతి రాశి అయిన మీన రాశిలోకి ప్రవేశించి జూన్ 2027 వరకు ఈ రాశి లోనే ఉంటాడు.శని తిరోగమనం.. అదృష్ట రాశులుఈ సమయంలో శని ఏదో ఒక గ్రహంతో సంయోగం చెంది కొన్ని రాశుల వారికి శుభ, అశుభ ఫలితాలను ఇస్తాడు . మొత్తం 138 రోజులపాటు శనిదేవుడు మీనరాశిలో తిరోగమనంలో సంచారం చేస్తాడు. ఇక దీని కారణంగా కొన్ని రాశుల వారికి అదృష్టం కలిసి వస్తుంది. మరి ఆ రాశులు ఏమిటో తెలుసుకుందాం.
శని గ్రహ తిరోగమన సంచారం మేష రాశి జాతకులకు అదృష్టాన్ని ఇస్తుంది. ఈ రాశి సంచార జాతకంలో 12వ ఇంట్లో శని ఉండడం వల్ల తిరోగమనం వీరికి సానుకూల ఫలితాలను ఇస్తుంది. కెరీర్లో ఎంతో కాలంగా ఉన్న జాప్యం ఇప్పుడు ముగుస్తుంది. అనవసరమైన ఖర్చులు తగ్గుతాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. సీనియర్ అధికారుల నుంచి మన్నన లభిస్తుంది. పదోన్నతులు లభిస్తాయి .జీతం పెరుగుతుంది.కర్కాటక రాశికర్కాటక రాశి వారికి శని గ్రహ తిరోగమన సంచారం అదృష్టాన్ని ఇస్తుంది.

# రోహిత్ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టిన పాల్ స్టిర్లింగ్

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, టీ20 ఫార్మాట్‌లో చాలా రికార్డులే క్రియేట్ చేశాడు. వీటిలో కొన్ని ఇప్పటికీ చెక్కు చెదరలేదు. అయితే హిట్‌మ్యాన్ ఇంటర్నేషనల్ టీ20ల నుంచి రిటైర్ అయిన దాదాపు రెండు సంవత్సరాల తర్వాత.. ఓ రికార్డు బద్ధలైంది. షార్ట్ ఫార్మాట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా రోహిత్ గతంలో హిస్టరీ క్రియేట్ చేయగా, ఇప్పుడు ఆ రికార్డును ఐర్లాండ్ కెప్టెన్, ఓపెనర్ పాల్ స్టిర్లింగ్ బ్రేక్ చేశాడు. 2007లో అరంగేట్రం చేసిన రోహిత్, 2024 టీ20 ప్రపంచ కప్ గెలిచాక రిటైర్మెంట్ అనౌన్స్ చేశాడు. కెరీర్‌లో మొత్తం 159 ఇంటర్నేషనల్ టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ మైల్‌స్టోన్ చేరుకోవడానికి రోహిత్‌కి 17 సంవత్సరాలు పట్టింది. అయితే నిన్న ఈ రికార్డును పాల్ స్టిర్లింగ్ బ్రేక్ చేసి.. కెరీర్‌లో 160వ ఇంటర్నేషనల్ టీ20 ఆడాడు. 2026 జనవరి 29న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో యూఏఈ వర్సెస్ ఐర్లాండ్ మ్యాచ్.. పాల్ స్టిర్లింగ్ ౹20 కెరీర్‌లో 160వది. ఆసక్తికరంగా స్టిర్లింగ్ కూడా తన ౹20 కెరీర్‌లో 17వ సంవత్సరంలో ఉన్నాడు. రోహిత్ లాగానే, ఐర్లాండ్ టీమ్‌లో అతను ఇన్నింగ్స్ స్టార్ట్ చేస్తాడు. ప్రస్తుత సిరీస్‌లో యూఏఈతో మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఆ తర్వాత శ్రీలంకలో 2026 ౹20 ప్రపంచ కప్ స్టార్ట్ అవుతుంది. అంటే ఐర్లాండ్ వరుసగా టీ20 క్రికెట్ ఆడుతుంది. దీంతో స్టిర్లింగ్ రాబోయే నెలల్లో రోహిత్‌పై తన ఆధిక్యం పెంచుకునే అవకాశాలు స్టిర్లింగ్ ఇప్పుడు టాప్ ప్లేస్‌లో ఉన్నప్పటికీ, ఈ రికార్డు ఎక్కువ కాలం నిలవకపోవచ్చు. ఎందుకంటే ఇప్పుడు ౹20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు గతంలో కంటే చాలా ఎక్కువగా జరుగుతున్నాయి. మిగతా రెండు ఫార్మాట్ల కంటే టీ20లు చూడటానికే ఫ్యాన్స్ ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఈ జనరేషన్ ప్లేయర్స్‌కి ఎక్కువ మ్యాచ్‌లు ఆడే అవకాశం దక్కుతుంది. పాకిస్తాన్‌కు చెందిన 31 ఏళ్ల బాబర్ ఆజం ఇప్పటికే 137 టీ20లు ఆడాడు. ఇండియన్ స్టార్ ఆల్‌రౌండర్ 32 ఏళ్ల హార్దిక్ పాండ్యా 128 మ్యాచ్‌లతో పోటీలో ఉన్నాడు. రాబోయే నెలల్లో వీరు ఈజీగా 150 మార్కును దాటే ఛాన్సులు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ (వంటి ప్లేయర్స్ రికార్డ్స్‌ని చూస్తే టీ20లకు పాపులారిటీ ఏ రేంజ్‌లో ఉందో అర్థమవుతుంది. కేవలం ఐదు సంవత్సరాల్లోనే సూర్య 103 మ్యాచ్‌లు ఆడాడు. యావరేజ్‌గా సంవత్సరానికి 20 కంటే ఎక్కువ గేమ్‌లలో పాల్గొన్నాడు. ఇదే స్పీడ్ కంటిన్యూ అయితే, ఈ దశాబ్దం చివరి నాటికి ఒక ప్లేయర్ 200 మ్యాచ్‌లకు చేరుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఉన్నాయి. అరుదైన రికార్డు అందుకున్న మ్యాచ్‌లో స్టిర్లింగ్ 8(3)కే అవుట్ అయ్యాడు. అయితే ఐర్లాండ్ 178 పరుగులు చేయగలిగింది. యూఏఈ ఛేజింగ్‌లో 121కే ఆలౌట్ అయింది. రెండో టీ20 మ్యాచ్ జనవరి 31న జరుగుతుంది.




# కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్




# అకౌంట్ మాయం..

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ గురువారం (జనవరి 29న) రాత్రి అకస్మాత్తుగా మాయమైంది. అయితే తాను సోషల్ మీడియా నుంచి వెళ్లిపోతున్నాను లేదా కొంతకాలం దూరంగా ఉంటున్నాను అని ఎలాంటి పోస్ట్ చేయలేదు. దాంతో విరాట్ కోహ్లీ అభిమానులు ఇన్‌స్ట్రాగ్రామ్ అకౌంట్ మిస్ కావడంపై ఆశ్చర్యపోయారు. క్రికెటర్ కోహ్లీనే తన అకౌంట్ డిలీట్ చేశాడా లేదా ఏదైనా కారణాలతో జరిగిందా అని ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోవర్ల పరంగా చూస్తే క్రికెటర్లలో విరాట్ కోహ్లీనే నెంబర్ వన్. ప్రపంచంలో అత్యధిక ఫాలోవర్లు ఉన్న ఆటగాళ్లలో కోహ్లీ ఒకడు. ఇన్‌స్టాగ్రామ్‌లో కోహ్లీకి 274 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. తాజాగా కోహ్లీ అభిమానులు అతని ఇన్‌స్టా అకౌంట్ సెర్చ్ చేయగా ఏమీ కనిపించడం లేదు. అసలేం జరిగింది అని కింగ్ కోహ్లీ ఫ్యాన్స్ ఆలోచిస్తున్నారు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం తన కుటుంబంతో కలిసి లండన్‌లో నివాసం ఉంటున్నాడు. కోహ్లీ, అనుష్క శర్మ దంపతుల కు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అతను టెస్ట్, టీ20 ఫార్మాట్ల నుండి రిటైర్ అయ్యాడు. కోహ్లీ కేవలం వన్డేల్లో మాత్రమే టీమిండియా తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. ఇటీవల న్యూజిలా

# ఓపెనర్‌గా సంజుకి అదిరిపోయే అవకాశం


వరల్డ్ క్రికెట్‌లో టీమ్‌ఇండియా బ్యాటర్లు ఈమధ్య పరుగుల వరద పారిస్తున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ అయినా, అంతర్జాతీయ మ్యాచులు అయినా సెంచరీలతో విరుచుకుపడుతుంటారు. కానీ వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా, టీ20 వరల్డ్ కప్ వేదికపై మాత్రం మనోళ్లు సెంచరీ కొట్టి 16 ఏళ్లు దాటిపోయింది. 2024లో మనం వరల్డ్ కప్ గెలిచినా, ఒక్కరు కూడా వంద మార్కును అందుకోలేకపోయారు. ఇప్పుడు 2026 మెగా టోర్నీకి సమయం దగ్గర పడింది. ఈ తరుణంలో మన యంగ్ బ్యాటర్లు రెండవ సెంచరీ రికార్డును అందుకుంటారా చేస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా ఒక టాలెంటెడ్ ప్లేయర్ పేరు ఇప్పుడు మారుమోగుతోంది. టీ20 వరల్డ్ కప్‌లో భారత్ తరపున మొట్టమొదటి సెంచరీ సాధించిన రికార్డ్ సురేష్ రైనా పేరిట ఉంది. 2010లో సౌత్ ఆఫ్రికాపై ఆయన ఈ ఘనత సాధించారు. ఇప్పుడు మళ్లీ అదే రైనా, సంజు శాంసన్‌పై తన నమ్మకాన్ని ప్రకటించారు. “ఈ వరల్డ్ కప్‌లో సంజు సెంచరీ సాధించే అవకాశం ఉంది. అతను ఓపెనర్‌గా వస్తున్నాడు, పైగా కావాల్సిన టాలెంట్ ఉంది” అని రైనా పేర్కొన్నారు. ఇప్పటికే సౌత్‌ఆఫ్రికా గడ్డపై రెండు సెంచరీలు బాదిన అనుభవం సంజుకు ఉందని, అందుకే ఆ 16 ఏళ్ల కరవును తీరుస్తాడని రైనా బలంగా నమ్ముతున్నారు. ప్రస్తుతం సంజు శాంసన్ ఫామ్ కొంచెం ఆందోళన కలిగిస్తోంది. గత నాలుగు మ్యాచుల్లో అతను చేసిన స్కోర్లు 11, 10, 6, 0, 24 మాత్రమే. అయితే రైనా దీనిపై స్పందిస్తూ “ఫామ్ అనేది తాత్కాలికం, కానీ సంజు క్లాస్ ప్లేయర్. సూర్యకుమార్ యాదవ్ కూడా ఒక ఏడాది పాటు సరిగ్గా ఆడలేదు, కానీ కోచ్ ఆయనను నమ్మారు. సంజు విషయంలో కూడా అదే జరుగుతుంది” అని మద్దతుగా నిలిచారు. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో సంజు ఇప్పటివరకు 56 మ్యాచ్‌ల్లో 1072 పరుగులు చేశారు. ఆయన స్ట్రైక్ రేట్ (147.86) కూడా టీ20 ఫార్మాట్‌కు తగ్గట్టుగా అద్భుతంగా ఉంది. వచ్చే వరల్డ్ కప్‌లో సంజు శాంసన్, అభిషేక్ శర్మ కలిసి ఓపెనింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీ20ల్లో ఓపెనర్‌గా రావడం అంటే ఎక్కువ బంతులు ఆడే ఛాన్స్ దక్కుతుంది. అదే జరిగితే సెంచరీ సాధించడం సంజుకు పెద్ద కష్టమేమీ కాదు. ఐపీఎల్‌లో కూడా ఆయన ఎన్నో మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడాడు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ లాంటి యంగ్ గన్స్ ఉన్నా, సంజు తన అనుభవంతో ఈసారి హిస్టరీ క్రియేట్ చేస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. పవర్‌ప్లేలో ఆయన బాదే షాట్లు ప్రత్యర్థి టీమ్ కు వణుకు పుట్టించడం ఖాయం. వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు సంజుకు తన ఫామ్‌ను నిరూపించుకోవడానికి జనవరి 31న న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్ చాలా ముఖ్యం.



## వరల్డ్ కప్‌లో సంజూ సెంచరీ కొడతాడు: భారత మాజీ క్రికెటర్ సురేష్ రైనా

టీ20 ప్రపంచ కప్‌లో భారత్ తరఫున సెంచరీ సాధించిన ఏకైక ఆటగాడిగా ఇప్పటికీ సురేష్ రైనా పేరిట రికార్డు ఉంది. అయితే ఈ ఏడాది జరగనున్న టీ20 ప్రపంచకప్ 2026కు ముందు భారత మాజీ క్రికెటర్ సురేష్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. టీమిండియా స్టార్ బ్యాటర్లు సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మ కాకుండా.. మరో ఆటగాడు ఈ మెగా టోర్నీలో సెంచరీ సాధిస్తాడని రైనా జోస్యం చెప్పాడు. ఆ రికార్డును కేరళ స్టార్ బ్యాటర్ సంజూ శాంసన్ సమం చేస్తాడని రైనా ధీమా వ్యక్తం చేశాడు. ప్రస్తుతం సంజూ శాంసన్ గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాడు. శుభ్‌మన్ గిల్ జట్టులో లేని సమయంలో ఓపెనర్‌గా వచ్చిన శాంసన్, న్యూజిలాండ్‌తో జరుగుతున్న సిరీస్‌లో ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. గత నాలుగు ఇన్నింగ్స్‌ల్లో సంజూ శాంసన్ 10, 6, 0, 24 పరుగులు మాత్రమే చేశాడు. అయినప్పటికీ సురేష్ రైనా మాత్రం సంజూ శాంసన్ సత్తాపై నమ్మకం ఉంచడం గమనార్హం.”సంజూ శాంసన్ కచ్చితంగా సెంచరీ సాధించే ఆటగాళ్ల జాబితాలో ఉంటాడు. ఆయన ఓపెనర్‌గా వస్తున్నాడు కాబట్టి సెంచరీ చేసే అవకాశం ఉంది. ఇప్పటికే దక్షిణాఫ్రికాలో రెండు సెంచరీలు బాదాడు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ పోటీలో ఉన్నప్పటికీ, ఈ వరల్డ్ కప్‌లో సంజూనే సెంచరీ కొడతాడని నేను నమ్ముతున్నాను.” అని టీమిండియా లెజెండ్ సురేష్ రైనా పేర్కొన్నాడు.

# ఎంపీ పీటీ ఉష భర్త శ్రీనివాస్ మృతి



భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పి.టి. ఉష భర్త వి. శ్రీనివాసన్ శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. శ్రీనివాసన్ కన్నుమూశారని కుటుంబసభ్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన వయసు 67 సంవత్సరాలు. పీటీ ఉష మరణంపై క్రీడా, ఇతర రంగాల వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, శుక్రవారం తెల్లవారుజామున వి. శ్రీనివాసన్ తన నివాసంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. ఇది గమనించిన కుటుంబసభ్యులు ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఆయనను పరీక్షించిన డాక్టర్లు శ్రీనివాసన్ మృతిచెందినట్లు ప్రకటించారు. అన్ని వైద్య ప్రయత్నాలు చేసినప్పటికీ, ఆయన ప్రాణాలు దక్కలేదని.. ఆసుపత్రికి తీసుకువచ్చే సరికి పరిస్థితి చేజారిపోయిందని తెలిపారు. వి. శ్రీనివాసన్ మాజీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి. పి.టి. ఉష యొక్క అద్భుతమైన క్రీడా జీవితం మరియు ఆమె రాజకీయ ప్రయాణంలో ఆయన ప్రతి అడుగులోనూ అండగా నిలిచారు. ఆయన ఉషకు బలమైన మద్దతుగా పరిగణించబడ్డారు మరియు ఆమె అనేక వృత్తిపరమైన విజయాల వెనుక చోదక శక్తిగా పరిగణించబడ్డారు. పి.టి. ఉష మరియు వి. శ్రీనివాసన్‌లకు ఉజ్వల్ అనే కుమారుడు ఉన్నారు. వి. శ్రీనివాసన్ మృతి పట్ల ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబం గురించే తన ఆలోచనలు ఉన్నాయని, మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానని అన్నారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కూడా వి. శ్రీనివాసన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. “రాజ్యసభ ఎంపీ మరియు భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు పి.టి. ఉష భర్త శ్రీనివాసన్ మృతి చాలా బాధాకరం. పి.టి. ఉషతో పాటు ఆమె కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. ఈ క్లిష్ట సమయంలో దేవుడు ఆమెకు మనోధైర్యాన్ని చేకూర్చాలని ప్రార్థిస్తున్నాను” అని పోస్ట్ చేశారు.”ఫ్లయింగ్ ఫెయిరీ”గా పిలువబడే పి.టి. ఉష, భారత క్రీడా చరిత్రలో అత్యంత స్ఫూర్తిదాయకమైన వ్యక్తులలో ఒకరు. ఆమె వ్యక్తిగత జీవితంలో జరిగిన ఈ నష్టం ఆమెకు మాత్రమే కాకుండా ఆమె ప్రియమైన వారికి కూడా తీవ్ర బాధాకరం. క్రీడాకారులు, కోచ్‌లు, అభిమానులు మరియు ప్రజలు సోషల్ మీడియాలో ఆమెకు నిరంతరం ప్రోత్సాహం మరియు మద్దతు సందేశాలను పంపుతున్నారు.

# సూర్యకు అరుదైన ఫీట్ సాధ్యమేనా..?

క్రికెట్ ప్రపంచంలో టీ20 ఫార్మాట్ అంటేనే ఒక రేంజ్ క్రేజ్ ఉంటుంది. అందులోనూ వరల్డ్ కప్ లాంటి మెగా టోర్నీలో టీమ్ ఇండియాను నడిపించడం అంటే అది ఒక అరుదైన గౌరవం. ఇప్పటివరకు మన జట్టును ముగ్గురు దిగ్గజ కెప్టెన్లు మాత్రమే ఈ టోర్నీలో లీడ్ చేశారు. ఇప్పుడు ఆ జాబితాలోకి మన మిస్టర్ 360 ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్ అడుగుపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 7న ముంబై వేదికగా అమెరికాతో జరిగే మ్యాచ్‌తో ఈ కొత్త ప్రయాణం మొదలవ్వబోతోంది. టీ20 వరల్డ్ కప్ చరిత్రలో భారత్ తరపున కెప్టెన్సీ చేయడం అంటే అది మామూలు విషయం కాదు. ఇప్పటివరకు ‘తలా’ ధోనీ, ‘కింగ్’ కోహ్లీ, ‘హిట్ మ్యాన్’ రోహిత్ శర్మ మాత్రమే ఈ ఘనత సాధించారు. ఇప్పుడు ఈ ముగ్గురి సరసన సూర్యకుమార్ యాదవ్ పేరు చేరబోతోంది. ఫిబ్రవరి 7న అమెరికాతో జరిగే పోరులో టాస్ వేయగానే.. భారత్‌ను వరల్డ్ కప్‌లో నడిపించిన నాలుగో కెప్టెన్‌గా సూర్య చరిత్ర సృష్టిస్తారు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న జట్టుకు నాయకత్వం వహించడం సూర్యకు ఒక పెద్ద సవాలే అని చెప్పవచ్చు. టీ20 వరల్డ్ కప్ లో భారత్ ప్రయాణాన్ని చూస్తే, ఎంఎస్ ధోనీ ఏకంగా ఐదు ఎడిషన్లలో (2007, 2009, 2012, 2014, 2016) జట్టును నడిపించారు. ఆయన సారథ్యంలోనే 2007లో భారత్ మొదటిసారి ఛాంపియన్‌గా నిలిచింది. ఆ తర్వాత విరాట్ కోహ్లీ 2021లో కెప్టెన్సీ బాధ్యతలు తీసుకున్నా, దురదృష్టవశాత్తు భారత్ సెమీస్ చేరలేకపోయింది. ఇక రోహిత్ శర్మ 2022లో సెమీస్ వరకు తీసుకెళ్లి, 2024లో అద్భుతమైన విక్టరీతో భారత్‌కు రెండోసారి కప్పు అందించారు. ఇప్పుడు ఈ లెజెండరీ కెప్టెన్ల వారసత్వాన్ని సూర్య ముందుకు తీసుకువెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం సూర్యకుమార్ యాదవ్ ముందు ఒక అరుదైన అవకాశం ఉంది. ఒకవేళ భారత్ ఈసారి కప్పు గెలిస్తే.. ధోనీ, రోహిత్ తర్వాత టైటిల్ గెలిచిన మూడో భారత కెప్టెన్‌గా సూర్య నిలుస్తారు. విరాట్ కోహ్లీకి సాధ్యం కాని ఈ ఘనతను సూర్య సాధిస్తాడా అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. హోమ్ గ్రౌండ్ అడ్వాంటేజ్ ఉండటం, అలాగే 2024 విక్టరీ తర్వాత టీమ్ ఫుల్ ఫామ్‌లో ఉండటం సూర్యకు కలిసొచ్చే అంశాలు. బ్యాటర్‌గా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సూర్య, ఇప్పుడు లీడర్‌గా తన సత్తా ఏంటో చూపించాలనుకుంటున్నారు. 2026 వరల్డ్ కప్ గనుక భారత్ గెలిస్తే, క్రికెట్ చరిత్రలో ఎన్నో ‘ఫస్ట్ టైమ్’ రికార్డులు మన పేరిట నమోదవుతాయి. మూడు టీ20 వరల్డ్ కప్‌లు గెలిచిన మొదటి జట్టుగా భారత్ రికార్డు సృష్టిస్తుంది. అంతేకాదు, వరుసగా రెండు ఎడిషన్లు గెలిచిన తొలి టీమ్ గా కూడా నిలుస్తుంది. మరో ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఇప్పటివరకు ఏ ఆతిథ్య దేశం కూడా టీ20 వరల్డ్ కప్ గెలవలేదు. ఈసారి సూర్య సేన గెలిస్తే, హోమ్ గ్రౌండ్‌లో కప్పు గెలిచిన మొదటి దేశంగా భారత్ రికార్డ్ క్రియేట్ చేస్తుంది. 2024 వరల్డ్ కప్ ఫైనల్ అనగానే మనందరికీ సూర్యకుమార్ యాదవ్ పట్టిన ఆ అద్భుతమైన క్యాచ్ గుర్తుకొస్తుంది. సౌత్ ఆఫ్రికా చేతుల్లోకి వెళ్లిన మ్యాచ్‌ను ఆ ఒక్క క్యాచ్‌తో సూర్య భారత్ వైపు తిప్పేశారు. అప్పుడు ప్లేయర్‌గా కప్పు గెలవడంలో కీలక పాత్ర పోషించిన సూర్య, ఇప్పుడు నాయకుడిగా ఆ కప్పును కాపాడుకోవాలని చూస్తున్నారు. తన బ్యాటింగ్ స్కిల్స్‌తో పాటు కెప్టెన్సీ వ్యూహాలతో టీమ్ ఇండియాను వరుసగా రెండోసారి విశ్వవిజేతగా నిలబెట్టాలని సూర్య పట్టుదలతో ఉన్నారు. మార్చి 8న జరిగే ఫైనల్‌లో సూర్య ఆ ట్రోఫీని ఎత్తుతాడా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సీనియర్లు లేని లోటును సూర్య తన నాయకత్వంతో భర్తీ చేస్తూ భారత్‌కు మూడోసారి ప్రపంచకప్ అందిస్తాడో లేదో చూడాలి.



శనివారం,
జనవరి 31, 2026
హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక
12



## 'వేల్పారి'... విక్రమ్, రణ్‌వీర్ సింగ్‌లతో శంకర్ భారీ మల్టీస్టారర్..!

భారీ చిత్రాల దర్శకుడు శంకర్ కలల ప్రాజెక్ట్‌గా భావిస్తున్న 'వేల్పారి' సినిమాపై మరోసారి ఆసక్తికరమైన ప్రచారం మొదలైంది. ఈ చిత్రాన్ని ఇద్దరు హీరోల కథగా మార్చి, అందులో ప్రధాన పాత్రల కోసం కోలీవుడ్ స్టార్ విక్రమ్, బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్‌లను తీసుకోవాలని శంకర్ ఆలోచిస్తున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది.ప్రముఖ నిర్మాణ సంస్థ పెన్ మీడియా ఈ భారీ ప్రాజెక్టును నిర్మించడానికి ఆసక్తి చూపుతున్నట్లు తెలుస్తోంది. సినిమా బడ్జెట్, పూర్తి చేయడానికి పట్టే సమయం వంటి వివరాలను శంకర్‌ను ఆ సంస్థ అడిగినట్లు కూడా వార్తలు వస్తున్నాయి. అయితే, ఈ ఊహాగానాలపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రముఖ తమిళ రచయిత సు. వెంకటేశన్ రాసిన 'వీర యుగ నాయగన్ వేల్పారి' అనే చారిత్రక నవల ఆధారంగా ఈ సినిమా తెరకెక్కనుంది.వేల్పారి తమిళనాట గొప్ప దాతృత్వం, ధైర్యసాహసాలకు ప్రసిద్ధి చెందిన రాజు. ఎండిపోతున్న ఒక మల్లెతీగకు తన రథాన్నే పందిరిగా ఇచ్చిన గొప్పదనం ఆయనది. అందుకే 'ముల్లైక్కు తేర్ కొడుత్తాన్ పారి' (మల్లెతీగ కోసం రథాన్ని ఇచ్చిన పారి) అనే సామెత తమిళనాట ఇప్పటికీ ప్రాచుర్యంలో ఉంది. తమిళ సాహిత్యంలో పేర్కొన్న ఏడుగురు గొప్ప దాతలలో వేల్పారి ఒకరు.గతంలో ఒక కార్యక్రమంలో మాట్లాడిన శంకర్, లాక్‌డౌన్ సమయంలో 'వేల్పారి' పుస్తకం కోసం ప్రయత్నించినా దొరకలేదని, రచయిత సు. వెంకటేశన్ తన సొంత కాపీని చదవడానికి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. 2000 ఏళ్ల నాటి రాజు గురించి అంత గొప్పగా రాసిన ఆ నవల తనను ఎంతగానో ఆకట్టుకుందని శంకర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందా అని సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 'వారణాసి' రిలీజ్ డేట్ ఫిక్స్...

### 2027 ఏప్రిల్ 7న విడుదల -అధికారికంగా ప్రకటించిన రాజమౌళి

ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్-ఇండియన్ చిత్రం 'వారణాసి' విడుదల తేదీని దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి అధికారికంగా ప్రకటించారు. సూపర్ స్టార్ మహేశ్ బాబు కథానాయకుడిగా నటిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రం వచ్చే ఏడాది, అంటే 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. కొంతకాలంగా ఈ సినిమా విడుదల తేదీపై ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ, శుక్రవారం చిత్ర బృందం దీనిపై స్పష్టతనిచ్చింది.

ఈ సందర్భంగా దర్శకుడు రాజమౌళి తన ఎక్స్ ఖాతాలో రిలీజ్ డేట్ పోస్టర్‌ను పంచుకుంటూ, "2027... ఏప్రిల్ 7అని పోస్ట్ చేశారు. దాదాపు అదే సమయంలో మహేశ్ బాబు కూడా ఇదే పోస్ట్‌ను తన సోషల్ మీడియాలో షేర్ చేయడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. దీంతో సినిమా విడుదలపై వస్తున్న అన్ని రకాల ప్రచారాలకు తెరపడినట్లయింది.గత ఏడాది హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్‌సిటీలో వేలాది మంది అభిమానుల సమక్షంలో ఈ సినిమా టైటిల్‌ను అట్టహాసంగా ప్రకటించిన విషయం తెలిసిందే. అంతకుముందు ఈ చిత్రానికి 'గ్లోబ్‌ట్రాటర్' అనే వర్కింగ్ టైటిల్ ప్రచారంలో ఉండేది. భారత సినీ చరిత్రలోనే అతిపెద్ద ఫ్యాన్ ఈవెంట్‌లలో ఒకటిగా నిలిచిన ఆ




కార్యక్రమంలో, సినిమా కోసం ఏర్పాటు చేసిన 100 అడుగుల ఎత్తు, 130 అడుగుల వెడల్పు గల భారీ స్క్రీన్ అందరినీ ఆశ్చర్యపరిచింది.ఇక ఈ చిత్రంలో మహేశ్ బాబు 'రుద్ర' అనే శక్తిమంతమైన పాత్రలో కనిపించనుండగా, బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా 'మందాకిని' పాత్రలో నటిస్తున్నారు. ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే ప్రతినాయకుడి పాత్రలో ప్రేక్షకులను భయపెట్టనున్నారు. ఇప్పటికే విడుదలైన వీరి ఫస్ట్ లుక్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.టైటిల్ లాంచ్ ఈవెంట్‌లో రాజమౌళి మాట్లాడుతూ, సినిమాలోని ఒక కీలక ఎపిసోడ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. "చిన్నప్పటి నుంచి నాకు రామాయణం, మహాభారతం అంటే ఇష్టమని చెప్పాను. మహాభారతం తీయాలన్నది నా కల. కానీ ఈ సినిమా కోసం రామాయణంలోని ఒక ముఖ్యమైన ఘట్టాన్ని చిత్రీకరిస్తానని ఊహించలేదు. మహేశ్ బాబును రాముడి గెటప్‌లో చూసినప్పుడు నాకు ఒళ్ళు గగుర్పొడిచింది" అని అన్నారు. ఆ ఎపిసోడ్‌ను సుమారు 60 రోజుల పాటు చిత్రీకరించామని, ప్రతి రోజు ఒక సవాల్‌గా అనిపించిందని, తన కెరీర్‌లోనే ఇది అత్యంత గుర్తుండిపోయే సన్నివేశాల్లో ఒకటిగా నిలుస్తుందని రాజమౌళి ధీమా వ్యక్తం చేశారు. తాజా ప్రకటనతో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# శ్రీనివాస మంగాపురం.. మంగ గా బాలీవుడ్ బ్యూటీ

టాలీవుడ్ లో ప్రస్తుతం కొత్త టాలెంట్ కు కొదవలేదు. వారసత్వంతో వచ్చే వాళ్లే కాకుండా, ఇతర భాషల నుండి క్రేజీ నటీనటులు కూడా మన దగ్గర పాగా వేస్తున్నారు. ఇప్పుడు ఒక ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ గురించి సోషల్ మీడియాలో చర్చ నడుస్తోంది. అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'శ్రీనివాస మంగాపురం' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమా ద్వారా సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్నారు. హీరో డెబ్యూ అప్‌డేట్ తోనే ఈ ప్రాజెక్ట్ పై మంచి బజ్ క్రియేట్ అయ్యిందిఅజయ్ భూపతి అంటేనే ఒక కల్ట్ రోమాంటిక్ యాక్షన్ స్టైల్ గుర్తుకొస్తుంది. ఆయన సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు చాలా వెయిటేజ్ ఉంటుంది. అందుకే ఈ సినిమాలో హీరోయిన్ గా ఎవరిని తీసుకుంటారనేది కొంతకాలంగా సస్పెన్స్ గా మారింది. రీసెంట్ గా ఈ విషయంలో చిత్ర బృందం ఒక క్లారిటీ ఇచ్చింది. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కూతురు రాషా తడాని ఈ మూవీతో తెలుగులోకి ఎంట్రీ ఇస్తోంది. ఇప్పటికే బాలీవుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్న రాషా, ఇప్పుడు మన టాలీవుడ్ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. లేటెస్ట్ గా ఈ సినిమా నుండి హీరోయిన్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇందులో రాషా 'మంగ' అనే పాత్రలో నటిస్తున్నట్లు రివీల్ చేశారు. ట్రెడిషనల్ లుక్ లో రాషా చాలా క్యూట్ గా కనిపిస్తోంది. ఆమె ఎక్స్‌ప్రెషన్స్ చూస్తుంటే ఈ సినిమాలో పర్ఫార్మెన్స్ కు స్కోప్ ఉన్న క్యారెక్టర్ లోనే నటిస్తోందని అర్థమవుతోంది. ఇప్పటికే 'ఉయి అమ్మ' గర్ల్ గా నెట్టింట ఫుల్ పాపులారిటీ ఉన్న రాషాకు, ఈ తెలుగు డెబ్యూ సినిమా మరింత మైలేజీని ఇస్తుందని ఫిలిం నగర్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే మధ్యప్రదేశ్ లో దాదాపు 30 రోజుల పాటు మొదటి షెడ్యూల్ పూర్తి చేశారు. సినిమాలోని సుమారు 30 శాతం షూటింగ్ కంప్లీట్ అయినట్లు సమాచారం. ప్రస్తుతం రెండో షెడ్యూల్ లో కీలకమైన యాక్షన్ సీక్వెన్స్ తో పాటు సాంగ్స్ ను కూడా చిత్రీకరిస్తున్నారు. 2026 లో ఈ సినిమాను గ్రాండ్ గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రొడక్షన్ వాల్యూస్ విషయంలో ఎక్కడా తగ్గకుండా టీమ్ మొత్తం పక్కా ప్లానింగ్ తో ముందుకు వెళ్తోంది.లెజెండరీ ప్రొడ్యూసర్ అశ్వినీ దత్ సమర్పణలో, పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్ ఈ ప్రాజెక్ట్ కు అదిరిపోయే ట్యూన్స్ ఇస్తున్నారట. ఒక మంచి లవ్ స్టోరీకి పవర్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్ తోడైతే రిజల్ట్ ఎలా ఉంటుందో అజయ్ భూపతి గత సినిమాలతో నిరూపించారు. అదే మ్యాజిక్ ఇక్కడ కూడా రిపీట్ అవుతుందని టీమ్ ధీమాగా ఉంది. జయకృష్ణ, రాషా జంట స్క్రీన్ మీద ఫ్రెష్ గా ఉండటం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్ కానుంది. హీరో, హీరోయిన్ల ఫస్ట్ లుక్ లతోనే సినిమాపై పాజిటివ్ వైబ్ క్రియేట్ అయ్యింది. రాషా తడాని తన గ్లామర్ తో పాటు యాక్టింగ్ తో తెలుగు ఆడియన్స్ ను ఏ మేరకు మెప్పిస్తుందో చూడాలి.




# క్యాస్టింగ్ కౌచ్ ఉంది...

### మహిళలను వాడుకునేందుకే కొందరు సినిమాలు తీస్తారు: తమ్మారెడ్డి భరద్వాజ



టాలీవుడ్ లో క్యాస్టింగ్ కౌచ్ వ్యవహారం మరోసారి హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. 'మన శంకర వరప్రసాద్ గారు' సక్సెస్ మీట్ సందర్భంగా సినిమాలో చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఈ దుమారానికి ఆజ్యం పోశాయి. సినిమా ఇండస్ట్రీని అద్దంతో పోల్చిన ఆయన... ఇండస్ట్రీ చాలా బాగుందని... అవకాశాల కోసం అడ్డదారులు తొక్కాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ వ్యాఖ్యలపై సింగర్ చిన్మయి స్పందిస్తూ... ఇండస్ట్రీలో క్యాస్టింగ్ కౌచ్ ఉందని చెప్పారు. చిరంజీవి వ్యాఖ్యలు ప్రస్తుత పరిస్థితికి భిన్నంగా ఉన్నాయని అన్నారు. చిరంజీవి తొలిరోజుల్లో పరిస్థితులు ఎలా ఉండేవో తమకు తెలియదని... కానీ ఇప్పుడు పరిస్థితులు మొత్తం మారిపోయాయని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఇదే అంశంపై నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ కూడా స్పందించారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని ఎవరూ చెప్పలేరని ఆయన అన్నారు. తెలుగు సినీ పరిశ్రమలో తొలి రోజుల నుంచే ఈ సమస్య ఉందని చెప్పారు. ఒకప్పుడు రాజ కుటుంబాల వారు, జమీందారులు మహిళల కోసమే సినిమాలు తీసేవారని అన్నారు. ప్రస్తుతం ఏడాదికి దాదాపు 250 సినిమాలు నిర్మితమవుతుంటే... వాటిలో 30 నుంచి 40 సినిమాలు మహిళలను వాడుకునే ధోరణితోనే నిర్మితమవుతున్నాయిని తమ్మారెడ్డి చెప్పారు. లైంగిక వాంఛలు తీర్చుకోవాలనే ధోరణి పరిశ్రమలోని ఒకరిద్దరు సినీ పెద్దల్లో ఉందని అన్నారు. క్యాస్టింగ్ కౌచ్ గురించి చిన్మయి చెప్పింది నిజమేనని చెప్పారు.



# జియో హాట్‌స్టార్‌లోకి 6న వస్తున్న రాజాసాబ్

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ హారర్ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్'. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దేవనగర సంస్థానానికి ఒకప్పుడు జమిందారు గంగాదేవి (జరీనా వహాబ్). అంత గొప్ప నేపథ్యమున్నా తన మనవడు రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)తో కలిసి గంగమ్మగా సాధారణ జీవితం గడుపుతుంటుంది. తన నాన్నమ్మ అంటే రాజుకు ప్రాణం. వయసు ప్రభావం కారణంగా మతిమరుపు సమస్యలతో బాధపడుతూ ఉంటుంది గంగమ్మ. తనకు సంబంధించిన చాలా విషయాల్ని మరిచిపోయినా తన భర్త కనకరాజు (సంజయ్‌దత్)ని మాత్రం మరిచిపోదు. తనకు కలలో కనిపిస్తున్న తాతని ఎలాగైనా వెతికి తీసుకురమ్మని రాజాసాబ్‌ని కోరుతుంది. కానీ, కనకరాజే తనకున్న రకరకాల విద్యలతో నాన్నమ్మ, మనవడిని నర్సాపూర్ అడవిలోని రాజమహల్‌కి వచ్చేలా చేస్తాడు. ఒక దశలో ఇద్దరినీ చంపేయాలని కూడా అనుకుంటాడు. మార్మిక విద్యలెన్నో తెలిసిన కనకరాజుని రాజాసాబ్ ఎలా ఎదుర్కొన్నాడు? అసలు కనకరాజు గతమేమిటి?అతని లక్ష్యమేమిటి? రాజాసాబ్ జీవితంలోకి వచ్చిన ముగ్గురమ్మాయిలు భైరవి (మాళవిక మోహనన్), ÷-లబెస్సీ (నిధి అగర్వాల్) అనిత (రిద్ధి కుమార్) ఎవరు? తదితర విషయాలను సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

# పల్నాడు నేపథ్యంలో భగవంతుడు మూవీ

టాలీవుడ్ యువ నటుడు తిరువీర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'భగవంతుడు'. పల్నాడు నేపథ్యంలో ఈ సినిమా రాబోతుండగా.. తాజాగా చిత్ర యూనిట్ టీజర్‌ను విడుదల చేసింది.పల్లెటూరి నేపథ్యంలో సాగే పీరియడ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం టీజర్‌లో చూపించిన విజువల్స్ మరియు తిరువీర్ పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ సినిమాపై భారీ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మసూద, ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో వంటి చిత్రాలతో నటుడిగా తన సత్తా చాటిన తిరువీర్ ఇందులో మరో విభిన్నమైన మరియు భావోద్వేగపూరితమైన పాత్రలో కనిపించబోతున్నాడు. జీజీ విహారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రవి పనస ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్‌పై రవి పనస నిర్మిస్తుండగా ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది. రిషి నాగరాజు, కాలకేయ ప్రభాకర్, రవీంద్ర విజయ్, మురళీధర్ గౌడ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కాబోతుంది.




Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com